**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:270 | శనివారం మే 2, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఆర్టీసీ కార్మికుల సమ్మెకాలానికి జీతం

## మూడ్రోజుల సమ్మెలో పెట్టిన కేసుల ఎత్తివేత
## ఆర్టీసీ సంఘాలకు సిఎం రేవంత్ హామీ

రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని.. అలాగే, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని కార్మిక సంఘాల ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల నేతల అభ్యర్ధనపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సమ్మె కాలానికి 3 రోజుల వేతనం ఇచ్చేందుకు, కేసుల ఎత్తివేతకు అంగీకరించారు. ఈ మేరకు సమ్మె కాలంలో వేతనం, కేసుల ఎత్తివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించారు. దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపించినందుకు సీఎంకి కార్మిక సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.



# ఇది ఎన్నికల బిల్లే..

## ఇక పెట్రోల్ వంతు: బండ బాదుడుపై రాహుల్ గాంధీ

దిల్లీ: వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరను భారీగా పెంచడంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ఇది 'ఎన్నికల బిల్లు' అంటూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. కేంద్రం తర్వాతి బాదుడు పెట్రోల్, డీజిల్‌పైనే అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

"ఎన్నికల తర్వాత ద్రవ్యోల్బణ సెగ తగులుతుందని నేను ముందే చెప్పా. అన్నట్లుగానే ఈ రోజు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను రూ.993 పెంచారు. ఒక్క రోజులోనే భారీ పెంపు ఇది. ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు వాణిజ్య సిలిండర్‌పై రూ.1380 పెంచారు.



## కూటమి ప్రభుత్వ సంస్కరణలతో అద్భుత ఫలితాలు: పవన్ కల్యాణ్



అమరావతి: పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వ సంస్కరణలతో అద్భుత ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం గతేడాది కంటే 4 శాతం పెరిగిందని.. మంత్రి లోకేశ్ అమలు చేస్తోన్న సంస్కరణలు ప్రశంసనీయమన్నారు. విద్యా శాఖలో తెస్తున్న సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని వివరించారు.



## అక్కడ నివాసాలు కోల్పోయినవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు: రంగనాథ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.




మిగతాది 2లో

# కార్మికులారా..

## రెండేళ్లు భరించండి.. కేసీఆర్ రాబోతున్నారు: కేటీఆర్



- కార్మికుల సంక్షేమం: కొవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాల కార్మికుల కోసం కేసీఆర్ ఉచిత రైళ్లను ఏర్పాటు చేశారని, కార్మికులను కడుపులో పెట్టుకుని చూసుకున్నామని కేటీఆర్ గుర్తుచేశారు.
- అభివృద్ధి పనులు: లాక్‌డౌన్ సమయంలో అందరూ ఇళ్లకే పరిమితమైతే, బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్లు, వంతెనల నిర్మాణాలను పూర్తి చేసిందని తెలిపారు.
- కేంద్రంపై విమర్శ: పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

## అవకాశాలున్న జిల్లాగా శ్రీకాకుళాన్ని మారుస్తాం: కేంద్రమంత్రి రామ్మోహన్



పలాస: వెనుకబడిన జిల్లాగా కాదు.. అవకాశాలున్న జిల్లాగా శ్రీకాకుళాన్ని మారుస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఆయన శుక్రవారం పర్యటించి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సోంపేట మండలం ఎర్రముక్కాంలో మత్స్య సాగరమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్రలో నిలిచిపోయేలా మత్స్య సాగరమాల రూపకల్పన చేసినట్లు చెప్పారు. మూలపేట పోర్టు అనుసంధానంగా అనేక పరిశ్రమలు తెస్తున్నామని చెప్పారు.



# సీఎం చంద్రబాబు గుడ్లవల్లేరు పర్యటన విజయవంతం

## హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన... మంత్రులు ఎమ్మెల్యేలు

- పర్యటన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము....
- కూటమి నాయకులను పేరుపేరునా సీఎం చంద్రబాబు పరిచయం చేసిన.... ఎమ్మెల్యే రాము
- గుడ్లవల్లేరు లో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రారంభించిన సీఎం...

2లో



## తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీ..

### సర్వదర్శనానికి 14 గంటలు



తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి భక్తుల రద్దీ పెరుగుతోంది. వేసవి సెలవులతో పాటు పదో తరగతి పరీక్ష ఫలితాలు వెలువడటం.. తమిళనాడులో ఎన్నికలు ముగియడంతో పెద్దఎత్తున భక్తులు తిరుమల తరలివస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి ఎటువంటి టోకెన్లు లేని భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయి రింగురోడ్డు మీదుగా బాటగంగమ్మ ఆలయం వద్ద ప్రవేశిస్తున్నారు. వీరికి దాదాపు 14 గంటల్లో శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు.

## విద్యార్థి దశ నుండే నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,






**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 1, 2026:**

విద్యార్థి దశ నుండి విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని నూతన ఆవిష్కరణ దిశగా తమ మేధస్సును పెంపొందించుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని జిల్లా సైన్స్ కేంద్రంలో జిజ్ఞాస ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి సైన్స్ శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ లతో కలిసి సందర్శించి ప్రయోగాల బోధన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని తెలిపారు.జిల్లాలో నిర్వహిస్తున్న వేసవి సైన్స్ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో అపారమైన అనుభవం ఉన్న ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, జిల్లా సైన్స్ ఆక్టివిటీస్ లో రాష్ట్రంలోనే మంచి పేరుతో ఉందని, దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాల్లో జిల్లా విద్యార్థులు పాల్గొన్నారని, ఈ అభివృద్ధిలో జిల్లా విద్యాశాఖ, సైన్స్ కేంద్రం కృషి అభినందనీయమని తెలిపారు. జిల్లా సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో జిజ్ఞాస మొబైల్ వ్యాన్ ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో ప్రయోగాలు నిర్వహిస్తూ విద్యా సంవత్సరం మొత్తం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవి సెలవులలో విద్యార్థులు సమయం వృధా చేయకుండా సైన్స్ పట్ల, సైన్స్ ప్రయోగాల పట్ల అవగాహన ఏర్పరచుకొని, నూతన ఆవిష్కరణల దిశగా వెళ్లేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని, ఉపాధ్యాయులు కృత్యాధార పద్ధతి ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు చేసిన పలు ప్రయోగాలను ఆసక్తిగా గమనించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు.ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, కొప్పుల తిరుపతి, రాజేశం, శ్రీ మూర్తి, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మండల్ తర్నికల్ గ్రామంలో హైవే దగ్గర ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది


**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మే 1**

తర్నికల్ గ్రామంలో హైవే దగ్గర ఎల్ఈడి లైట్లును ప్రారంభించడం జరిగింది లైట్ల కోసం చొరవ తీసుకొని అతి త్వరగా లైట్లు ఏర్పాటు చేయించిన తర్మికల గ్రామ సర్పంచ్ చన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి గారు మరియు ఉప సర్పంచ్ భాస్కర్ 8వ వార్డు మెంబర్ పేరే కృష్ణయ్య జంగయ్య ఎల్లయ్య తిరుపతయ్య ఎండి ఈసుఫ్ గడ్డం జాంగిర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# ఆపరేషన్ స్వర్ణ'కు అడ్డంకులేనా..!?

**•ఆదిలోనే పడకేసిన ప్రక్షాళన "స్వర్ణ"...!!**
**•130 కిలోమీటర్ల పొడవున్న.. "స్వర్ణముఖి నదికి".. ఇరువైపులా వైసిపి హయాంలోనే భారీగా భూకబ్జాలు జరగడం, అమ్ముకోవడం జరిగిందంటూ వాపోతున్న ప్రజలు..!!**
**•కలెక్టర్ సారు కబ్జాదారుల నుండి స్వర్ణముఖి నదిని విముక్తి చేయండయ్యా..!!**







మొదటిపేజీ తరువాయి

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జన సముద్రం న్యూస్**

హైదరాబాద్ మహానగరంలో "హైడ్రా" తరహాలో తిరుపతి జిల్లాలో ప్రధానమైన "స్వర్ణముఖినది" ప్రక్షాళనకు చేపట్టిన "ఆపరేషన్ స్వర్ణ"కు అడుగడుగునా అడ్డంకులేననే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి... గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడ) కార్యాలయంలో చైర్మన్ సి. దివాకర్రెడ్డి అట్టహాసంగా పాకిస్థాన్ పై భారత్ చేసిన ఆపరేషన్ సింధు తరహాలో స్వర్ణముఖి నదీ పరీవాహక ప్రాంతాల అభివృద్ధికి ఆపరేషన్ స్వర్ణ ప్రకటించారు. ఈ ఆపరేషన్ గత ఎనిమిది నెలలుగా ఎక్కడవేసిన గొంగడి అన్నట్లు తయారైందనే విమర్శలు ఉన్నాయి. తిరుపతి జిల్లాలో దక్షిణకైలాసంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి కొలువైన పట్టణం వరకు ఈ స్వర్ణముఖీనది విస్తరించింది. తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం చంద్రగిరి నియోజకవర్గంలోని తొండవాడ నుండి శ్రీకాళహస్తి వరకు పవిత్ర స్వర్ణముఖి నది పరిరక్షణకు కొత్త జిఒ తీసుకువచ్చామని అప్పట్లో వెల్లడించారు. అయితే ఈ పనులు ఇప్పటికీ ఎంతవరకు ముందుకు సాగలేదనేది రాజకీయ విశ్లేషకుల వాదన. ఆపరేషన్ స్వర్ణతో స్వర్ణముఖి నదికి పూర్వవైభవం తీసుకువస్తామనేది తొలిరోజుల్లో ఆర్భటంగా ప్రకటన. 130కిలోమీటర్లు పొడవున్న స్వర్ణముఖి వెంబడి భారీగా ఆక్రమణలు జరిగాయని, నదికి ఇరువైపులా భూములు కబ్జాచేసి అమ్మేశారని ఆరోపణలు కూడా లేకపోలేదు. దీంతో తుడ చైర్మన్ దివాకర్ రెడ్డి "ఆపరేషన్,స్వర్ణ" పేరున చేపట్టిన స్వర్ణముఖి ప్రక్షాళన ఆదిలోనే పడకేసిందన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దీనివెనుక రాజకీయ నేతల మోకాలడ్డుకూడా లేకపోలేదనది విమర్శలు...! హైడ్రా తరహాలో స్వర్ణముఖి నది పరీవాహక ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించడానికి ఆయన ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అయితే చంద్రగిరి నియోజక వర్గంలోనే ఈ కార్యక్రమానికి అక్కడి ప్రజాప్రతినిధి అడ్డుపడినట్లు విశ్వసనీయంగా తెలిసింది.కళ్యాణి డ్యాం నుంచి రేణిగుంట వరకు ఈ నది చంద్రగిరి నియోజక వర్గంలో 'పారుతుంది. ఇక్కడ నదీ పరివాహక ప్రాంతాన్ని ఆక్రమించుకున్న వారు చాలా మంది ఓరాజకీయ పార్టీకి చెందిన నాయకుల బంధువులు, పార్టీ కార్యకర్తలు ఉన్నందున చెడ్డపేరు వస్తుందని ఆయన అంటున్నట్టు తెలిసింది. ఆపరేషన్ స్వర్ణ పేరిట స్వర్ణముఖి ప్రక్షాళన, పరిరక్షణకు ముందుకు వెళ్ళడం కూడా క్లిష్టంగా మారింది. 130 కిలోమీటర్ల పొడవున్న స్వర్ణముఖి నదికి ఇరువైపులా వైసిపి హయాంలో భారీగా భూములు కబ్జాచేసి అమ్మేశారని, చివరకు వంకలు, చెరువులను తప్పుడు పత్రాలతో దోచుకున్నారనేది గత ఏడాది ఆపరేషన్ గురించి వెల్లడించిన సందర్భంలో తెలిపారు. ఈ క్రమంలో నదికి ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలు, ఆక్రమణలను తొలగించడానికి ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని, స్వర్ణముఖి బఫర్ జోన్లలో స్థలాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆరోజు చైర్మన్ స్పష్టంగా వెల్లడించారు. అయితే ఇప్పటికీ స్వర్ణముఖి ప్రక్షాళనకు మాత్రం ముహూర్తం కుదరలేదనది విస్మయం. ఈ నేపథ్యంలో కొందరి స్వార్ధ ప్రయోజనాలతో స్వర్ణముఖి ప్రక్షాళనకు అడ్డు పడుతున్నారని విమర్శిస్తున్నారు.. ఇంతకీ ప్రజల నుంచి భారీ స్థాయిలో వసూళ్లు చేయడమే దీనివెనుక అంతర్యమా..?? అనేది కూడా ఆరోపణలు. అనేకంగా వెల్లి వస్తున్నాయి..!! తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు ఆర్డిఓ, ఇరిగే డిపార్ట్మెంట్ వారు ఈ స్వర్ణముఖి నది ఆక్ పెయిడ్ నీ పక్షాలను చేసి విముక్తి చేస్తారో లేదో అని తిరుపతి జిల్లా ప్రజలు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు మరియు ప్రకృతి ప్రేమికులు ఎదురుచూస్తూ చెప్పుకొస్తున్నారు..

# సీఎం చంద్రబాబు గుడ్లవల్లేరు పర్యటన విజయవంతం





మొదటిపేజీ తరువాయి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.01.**

హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన... మంత్రులు ఎమ్మెల్యేలు

సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేసిన ప్రజలు, కూటమినేతలు, అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు: ఎమ్మెల్యే రాము

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడ్లవల్లేరు పర్యటన శుక్రవారం విజయవంతంగా ముగిసింది. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా జరిగాయి. పమిడిముక్కల కార్యక్రమాలు ముగించుకొని సాయంత్రం 4:30 గంటలకు ఇంజనీరింగ్ కళాశాల హెలీప్యాడ్కు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రులు సత్యకుమార్, కొల్లు రవీంద్ర, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, కూటమి నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద గుడివాడ నియోజకవర్గ కూటమి నాయకులను పేరుపేరునా సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే రాము పరిచయం చేశారు. నాయకులతో సీఎం చంద్రబాబు ఆప్యాయంగా ముచ్చటించారు.అనంతరం స్టేషన్ రోడ్లో నూతనంగా నిర్మించిన ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్ను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్స్టిట్యూట్ ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు.పర్యటనలో భాగంగా ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సీనియర్ టీడీపీ నాయకులు, ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని బాబురావును గుడ్లవల్లేరు లోని ఆయన నివాసంలో సీఎం చంద్రబాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పర్యటన ముగించుకొని హెలీప్యాడ్కు చేరుకున్న సీఎం చంద్రబాబుకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గౌరవ వీడ్కోలు పలికారు."ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడ్లవల్లేరు పర్యటన విజయవంతం కావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. పర్యటనకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలకు, సహకరించిన పోలీస్, అధికార యంత్రాంగానికి, భాగస్వామ్యమైన కూటమి నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు చెప్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రాగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, మండల గౌరవ అధ్యక్షులు కొసరాజు బాపయ్య ,నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, దానేటి సన్యాసిరావు,పోలవరపు వెంకట్రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాయన పుష్పవతి, పలువురు కూటమి నేతలు, అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.


# పామర్రు నియోజవర్గం పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.












**జనసముద్రం న్యూస్ పామర్రు నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.01.**

పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కలలో పేదల సేవలో, మేడే కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

మేడేను పురస్కరించుకుని కార్మికులు, యాజమాన్యాలకు ప్రభుత్వం పురస్కరాల అందజేత

ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు మేడే పురస్కారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

శ్రమ శక్తి పురస్కారాలను అందించి సత్కరించిన సీఎం చంద్రబాబు

**అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ....**

మీ ఉత్సాహం, సంతోషం చూస్తోంటే నాకు చాలా సంతోషంగా ఉంది. రెండేళ్లకు మునుపు మనం ఎక్కడా ఈ విధంగా సరదాగా కూర్చునే పరిస్థితి, నవ్వే పరిస్థితి లేదు

రాజకీయ నాయకులు బయట తిరిగే పరిస్థితి లేదు.

ప్రజలందరికీ మరో స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది

నేను, పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి మోదీ ముగ్గురం కలిసి ఒకే హామీ ఇచ్చాం. రాష్ట్రాన్ని పునర్నిర్మానం చేస్తామని చెప్పాం.

ఆ మాట కోసం 22 నెలలుగా పని చేస్తున్నాం.

ప్రతీ రోజు, ప్రతీ గంట లెక్కపెట్టుకుని తప్పు జరగకుండా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నాం.

1వ తేదీ రాగానే గుర్తొచ్చేది పేదల సేవలో కార్యక్రమం. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా ఎన్డీఏ కార్యకర్తలు కూడా సేవా భావంతో మీ వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారు.

కష్టజీవులు...మేడే అనగానే గుర్తొచ్చేది కార్మికులు. ఎన్టీఆర్కు జన్మనిచ్చిన ప్రాంతం ఇది. టీడీపీ జెండాలో చక్రం, నాగలి గుర్తులు పెట్టారు...పేదల కోసం ఇల్లు గుర్తు కూడా పెట్టారు

పసుపు శుభం... ఏ వ్యక్తి ఏ కార్యక్రమం చేయాలన్నా పసుపు లేకుండా కార్యక్రమం జరగదు. దూరదృష్టి కలిగిన నాయకుడు ఎన్టీఆర్.

కార్మిక దినోత్సవం సందర్భంగా కష్టజీవులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

62.47 లక్షల మందికి ప్రతీ నెలా పింఛన్లు అందిస్తున్నాం.

రూ.63 వేల కోట్లకు పైగా పింఛన్లకు 22 నెలల్లో ఖర్చు చేశాం.

ప్రతీ నెలా రూ.2,700 కోట్లు సిద్ధంగా ఉంచుతున్నాం.

దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతోన్న ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం

దీన్ని భారంగా ఆలోచించడం లేదు...బాధ్యతగా ఆలోచిస్తున్నా.

పేదలకు ఈ కార్యక్రమం వెసులుబాటు కల్పిస్తుంది.

# ఇంటర్నేషనల్ డాన్స్ డే... సందర్భంగా ఘనంగా జె ఎస్ డాన్స్ స్టూడియోలో పూజ కార్యక్రమం....

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మే 1**

వేసవి కాలం కాబట్టి కల్వకుర్తి పట్టణంలో జేఎస్ డ్యాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో వేసవి డాన్స్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేసవి కాలంలో చిన్నారులు ఇంటి వద్ద ఉండి ఇబ్బంది పడకుండా వేసవికాలంలో ఏదో ఒక ఆఫర్ నేర్చుకుంటే రేపటి భవిష్యత్తు బాగుంటుంది అనే విధంగా జేఎస్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో భరతనాట్యం కూచిపూడి జానపదం పల్లె పదం భక్తి దేశభక్తి వెస్టన్ కోలాటం దాండియా బతుకమ్మ వంటి ప్రధాన పాటలపై నృత్యం నేర్పించడం కోసమే ఈ వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు ప్రపంచ డాన్స్ అవార్డు గ్రహీత శేఖర్ అలెన్ పేర్కొన్నారు. వేసవి శిక్షణ శిబిరం ఇటీవలనే ప్రారంభం అయింది కాబట్టి ఆసక్తి గలవారు ఎవరైనా సరే జె ఎస్ డాన్స్ స్టూడియో ని సంప్రదించాలి వయస్సుతో నిమిత్తం లేకుండా అందరికీ అందుబాటులో ఉండి డాన్స్ స్టూడియోను ఏర్పాటు చేసి వేసవిలోనే కాకుండా 365 రోజులు అందుబాటులో



ఉండి విద్యార్థి విద్యార్థులను ఎందరినో జాతీయస్థాయి రాష్ట్రస్థాయికి తీసుకు వెళ్లడం జరిగింది అదేవిధంగా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడంలో తమదైన శైలిలో జె.ఎస్ డ్యాన్స్ అకాడమీ బహుమతులు సాధించింది అని శేఖర్ డాన్స్ మాస్టర్ పేర్కొన్నారు. వేసవి శిక్షణ శిబిరాన్ని కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేయడం జరిగింది అని ఇంటర్నేషనల్ డాన్స్ డే సందర్భంగా సెలబ్రేషన్ చేయడం జరిగిందని అదేవిధంగా ఆసక్తి గలవారు ఎవరైనా ఉంటే జె ఎస్ డాన్స్ స్టూడియోను 9666797795 సంప్రదించాలి అని ఒక ప్రకటనలో తెలిపారు డాన్స్ వల్ల ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నాయి. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. శరీరక మార్పులు ఉంటాయి. జ్ఞాపకశక్తి. శరీర రుగ్మతలు. కాన్సన్ట్రేషన్ . ఎక్స్ప్రెషన్స్.మెడిటేషన్ కాన్ఫిడెంట్. స్టేజ్ ఫియర్. సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా డాన్స్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. మనిషి చురుగ్గా ఉండడానికి డాన్స్ ఎంతో తోడుపడుతుంది. మనిషి ప్రశాంతంగా ఉండడానికి డాన్స్ ఎంతో ఉపయోగకరం. ఈ అవకాశాన్ని వేసవిలో కొందరు క్యాంపులు పెట్టి వెళుంటారు అలా కాకుండా జేయస్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిరంతరం 365 రోజులు అందుబాటులో ఉండి. విద్యార్థి విద్యార్థులకు చక్కటి నృత్యం నేర్పిస్తూ. తమదైన శైలిలో ముద్ర చాటుకున్న జేఏఎస్ డాన్స్ అకాడమీ స్టూడియోను సంప్రదించాలని ఇంటర్నేషనల్ డాన్స్ డే సందర్భంగా సెలబ్రేషన్ సందర్భంగా కళాకారులను గుర్తు చేసుకుంటూ కళా ఒక గొప్ప వారం కల ఒక గొప్ప ఔషధం అని మరొకసారి గుర్తు చేస్తున్నాము అని ప్రపంచ డాన్స్ అవార్డు గ్రహీత శేఖర్ అలెన్ తెలిపారు.

# ఉజ్వల భవిష్యత్తుకు బాల భరోసా ఒకవరం

- జిల్లా కలెక్టర్ అంకిత్
- మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా బాల భరోస కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఉబ్బనపల్లి ప్రసాద్ మే:01**

భద్రాద్రి కొత్తగూడెం స్థానిక జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం లో జిల్లా సంక్షేమ అధికారిణి జె స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల భరోస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాల భరోసా కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పిల్లల్లో ఉండే,న్యూరో డెవలప్మెంట్ నాడీ వ్యవస్థ సంబంధిత సమస్యలు శారీరక ఎదుగుదల లోపాలు

? మానసిక వికాసంలో ఆలస్యం?వంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని దానికి అనుగుణంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి ఆరోగ్య





తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు బాల భరోస కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పిల్లలలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించి ఆ సమస్య తీవ్రతరం కాకుండా చూడాలన్నారు ప్రతి చిన్నారి శారీరక మానసిక స్థితిని నిశితంగా పరిశీలించి అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం చిన్నారులు ఆరోగ్యంగా సంతోషంగా పెరిగేలా చూడటమే కాకుండా వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2061 కేంద్రాలలో నమోదైన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన పిల్లలను ఆర్బిఎస్కే టీముల ద్వారా ముందస్తు అనారోగ్య గుర్తింపులో భాగంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా జిల్లాలో ఉన్న 60 000 వేల మంది చిన్నారులను 42 ప్రశ్నల ద్వారా ఆన్లైన్ పోర్టర్లలో వివరాలను నమోదు చేయడం జరిగిందని దానికి అనుగుణంగా పిల్లల అభివృద్ధిలో వెనకడుగు న్యూరో డెవలప్మెంట్ శారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణతో కూడిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం ఈరోజు మాత్రమే చేసుకోకుండా సూచించిన తేదీలలో క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకోవాలని అంగనవాడి టీచర్లను సకాలంలో జోక్యం చేసుకొని స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స అందించి పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు ప్రతి చిన్నారి ఆరోగ్యంగా సంతోషంగా సురక్షితమైన భవిష్యత్తును నిర్మించే బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు అందిస్తున్న సేవలను మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలని మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించి సూచనలు జారీ చేయడం జరిగింది. తదుపరి బేటి బచావో కార్యక్రమంలో భాగంగా భేటీ జన్మోత్సవ్ నిర్వహించి నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు బేటి జన్మోత్సవ్ కిట్లను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్ డాక్టర్ వినోద్ నాగభూషణం పీడియాట్రిషన్ డాక్టర్లు జిల్లా స్థాయి ఆర్బిఎస్కే సిబ్బంది నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి సంపత్ సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న వెంకటరమణ సూపర్వైజర్లు అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు హుజూర్నగర్ పట్టణంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో మేడే ర్యాలీ మరియు జెండాల ఆవిష్కరణ కార్యక్రమాలు

**జన సముద్రం న్యూస్ మే 2 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అల్వాల రవి**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని హుజూర్నగర్ పట్టణంలో ఐఎన్టీయూసీ వివిధ అనుబంధ సంఘాల జెండాలను ఆవిష్కరించిన, రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముఖ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి కార్మిక యూనియన్ పేదల యొక్క మిల్లు కార్మికుల యొక్క వ్యవసాయ కార్మికుల యొక్క చిరు వ్యాపారుల యొక్క హక్కుల కోసం పోరాటానికి ఎల్లప్పుడూ వారి వెంట ఉంటుందని, కార్మికులకు పేదలకు కావలసిన మౌలిక సదుపాయాలను హుజూర్నగర్ నియోజకవర్గంలో గౌరవ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారి నాయకత్వాన అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని




తెలిపినారు, పేదవాడి కళ సాకారం చేయటంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన ఆర్టీసీ కార్మికులకు ఇటీవల ప్రకటించిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ గాని యూనియన్ల అనుమతి గానీ ఎంతో కాలంగా పెండింగ్ వేతనాలను ఫిట్మెంట్ పదకొండ్ శాతం ఇవ్వటం గాని చారిత్రాత్మకం అని తెలిపినారు, ఉత్తంకుమార్ రెడ్డి గారి నాయకత్వాన స్థానికంగా పేదలకు గ్రామాలలో రెండు వేల ఇండ్లు సహా హుజూర్నగర్ పట్టణంలో 2160 ఇండ్లు పంచడానికి సంసిద్ధత చేయటం చరిత్రలో నిలబడుతుందని తెలిపినారు, నియోజకవర్గ ప్రజలు ఉత్తంకుమార్ రెడ్డి గారికి రుణపడి ఉంటారని అలాంటి అభివృద్ధి ప్రదాతపై దీటిం హుజూర్నగర్ సమన్వయకర్త,ఒంటేరు నరసింహారెడ్డి లాంటి ప్రబుద్ధులు దుర్మార్గుడు అని విమర్శించటం వారి యొక్క మూర్ఖత్వానికి నిదర్శనం ఇలాంటి వ్యక్తులను హుజూర్నగర్ సరిహద్దులలో అడుగుపెట్టకుండా కార్యకర్తలు తరిమి కొడతారని తెలిపినారు, మొదటగా మున్సిపల్ వర్కర్ల జెండాను, రైస్ మిల్ డ్రైవర్ల జెండాను, బిల్డింగ్ వర్కర్స్, అగ్రికల్చర్ వర్కర్స్,ఆటో యూనియన్, సివిల్ సప్లై యూనియన్, ఎస్ డబ్ల్యూ సి,యూనియన్ జెండాలను ఆవిష్కరించారు,కార్యక్రమంలో బెల్లంకొండ గురవయ్య, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి గుంటుక కరుణాకర్ రెడ్డి, సలిగంటి జానయ్య, కౌన్సిలర్ పులిచింతల వెంకటరెడ్డి,పాశం రామరాజు, యరగని నాగరాజు,ఎరగని భిక్షం, యరగాని గురువయ్య, చప్పిడి సావిత్రి,శాంతారాజ్యం, జ్యోతి, మాలతి,పాష, చింతకాయల రాము, మద్దం నాగేందర్, చిమట సైదులు,శీలం వెంకన్న, అజ్మతుల్లా, జాన్ సైదా,

# మంత్రి పొన్నం ప్రభాకర్ కృషికి ప్రజల ప్రశంసల

- ఎల్కతుర్తిలో కోర్టు స్థాపనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నేతల పాలాభిషేకం
- న్యాయ సేవలు ఇక స్థానికంగానే అందుబాటులోకి
- ఐదు మండలాల ప్రజలకు కోర్టు వల్ల ప్రయోజనం
- మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

**ఎల్కతుర్తి మే 01(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపిన



సందర్భంగా రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పట్టుదల నిరంతర కృషికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఏ ఎం సి చైర్మన్ సూకినే సంతాజి, మాట్లాడుతూ, వేలేరు భీమదేవరపల్లి ధర్మసాగర్ కమలాపూర్ ఎల్కతుర్తి మండలాల ప్రజలకు ఈ కోర్టు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.ఇప్పటివరకు న్యాయ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ఇకపై స్థానికంగా అందుబాటులో ఉండే విధంగా కోర్టు ఏర్పాటు కావడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషి ఫలితంగా ఈ కోర్టు ఆమోదం పొందడం పట్ల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ గోలి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు, సర్పంచులు బత్తిని రవీందర్ గౌడ్, ఘనబోయిన రాజు యాదవ్, గొల్లపల్లి సంపత్, ముప్పు శ్రీనివాస్, ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి సుధాకర్ గౌడ్ రావుల రమేష్, తౌటం నరేందర్, మస్తుర్తి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, శనిగరం వెంకటేష్, బొంకూరి యాదగిరి, శనిగరం సాహూ, అడ్వకేట్ గడ్డం విష్ణువర్ధన్, గడ్డం సంజీవ్, బొజ్జ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో ఘనంగా 141వ మేడే వేడుకలు..

- పతాకావిష్కరణ చేసిన ఎశమేని గణేష్
- కార్మిక హక్కుల సాధనకే మేడే స్ఫూర్తి
- మేడేను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం అభినందనీయం



**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మే 01:**

మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ మేడే పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్‌తో కలిసి సీనియర్ కార్మికులను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. పతాకావిష్కరణ అనంతరం డీజే ఏర్పాటు చేసి కార్మికులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్మిక ఐక్యతను ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎశమేని గణేష్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటాల ఫలితమే మేడే అని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం, సముచిత వేతనం, కార్మిక సంక్షేమం వంటి హక్కులు అనేక త్యాగాల ఫలితంగా సాధించబడినవని గుర్తు చేశారు. కార్మిక సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన మేడే వేడుకలను ప్రభుత్వం అధికారికంగానిర్వహించడంఅభినందనీయమని అన్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను బలహీనపరిచే ప్రమాదం ఉందని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు కావాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మేడే కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, కార్మిక ఐక్యతకు, హక్కుల పరిరక్షణకు, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతీక అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, హమాలీ సంఘం ప్రతినిధులు, భవన నిర్మాణ కార్మికులు, మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు,నాయకుల సమక్షంలో సంతాజీ బర్త్‌డే ఘనంగా

- తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో

**ఎల్కతుర్తి మే 01 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఘనంగా సుకినే సంతాజీ జన్మదిన వేడుకలు తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్కతుర్తి మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుకినే సంతాజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సమితి నాయకులు, రైతులు కలిసి సంతాజీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరిపారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పరికెల కిషన్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ,ముఖ్య సలహాదారు



సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మాదారావు హాజరై సంతాజీ ని అభినందించారు.రైతులు మాట్లాడుతూ అభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.అలాగే పలువురు రైతులు కూడా ఈ వేడుకలో పాల్గొని తమ అభినందనలు తెలియజేశారు.రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా సంతాజీ ని ప్రశంసిస్తూ, ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.

# ఘనంగా మేడే వేడుకలు

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలో శుక్రవారం మున్సిపాలిటీ కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారిపై మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, నాగిళ్ళ జగన్, ఎనుమల్ల రమేష్, మొక్తల వెంకటయ్య, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం ముఖ్య అతిథులుగా హాజరై పారిశుద్ధ్య కార్మికులతో కలిసి సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. కార్మికులకు శాలువాతో ఘనంగా సత్కరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే పోరాటాలతో తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్,



శ్రీను నాయక్, శేఖర్ మరియు కార్మికులు రామక్రిష్ణ, రవి, చిట్టిబాబు, సుధాకర్, పట్టాభి, మహేష్, చిన్న, శేఖర్, శ్రీను, యాదమ్మ, హంసమ్మ, పద్మ, నర్సమ్మ, విజయ, మైసమ్మ, జంగమ్మ, బాలమణి, వెంకటమ్మ, అంజమ్మ, పాపమ్మ, సాలమ్మ, పోషమ్మ, లక్ష్మీదేవి తదితరులు ఉన్నారు.

# గ్రామ అభివృద్ధి తన లక్ష్యం

**సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్.**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

తలకోండపల్లి గ్రామ పంచాయతీ నిధులు15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కస్తూరీబా హాస్టల్ నుండి నుకం చంద్రశేఖర్ ఇంటి వరకూ అంతర్గత మురికి కాలువ నిర్మాణం గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్. ఆధ్వర్యంలో భూమి పూజా చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ,పంచాయతీ కార్యదర్శి జి.సత్యం ,జిపివో కె.మల్లేష్, మాజీ సర్పంచ్ పి.లలిత జ్యోతయ్య ,వార్డ్ సభ్యులు ఇటమోని వెంకటేష్ యాదవ్, పి. మల్లీశ్వరిజంగయ్య, పి.జ్యోతి కిషోర్ ,



పి.అలివేలుఅంజయ్య,ఇ.లతమల్లేష్ , టీ. నర్సింహ్మా ,మాజీ వార్డ్ మెంబర్ పి.దశరథం మరియు పి.శ్రీనివాస్, పి.జంగయ్య, డి.మనోహర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్కతుర్తి ప్రజలకు శుభవార్త -- జ్యుడీషియల్ కోర్టు ఏర్పాటు

- యువ న్యాయవాది అంబాల పవన్ కుమార్ హర్షం

**ఎల్కతుర్తి మే 01 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల యువ న్యాయవాది అంబాల పవన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండల స్థాయిలో కోర్టు ఏర్పాటు కావడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి సమీప మండలాల ప్రజలకు సులభంగా న్యాయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు గ్రామీణ ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కోర్టు స్థాపనకు కృషి చేసిన హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎల్కతుర్తి మండలాన్ని ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు.మండల కేంద్రంలో కోర్టు ఏర్పాటుతో పరిసర ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన న్యాయ సేవలు అందుబాటులోకి వచ్చి, న్యాయ వ్యవస్థపై విశ్వాసం మరింత పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# కార్మిక సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాల అమలు,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 1, 2026:**
కార్మిక సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మే డే వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ దుర్గం క్రాంతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్మికుల సంక్షేమంలో భాగంగా మే డేను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల దినోత్సవం ప్రతి కార్మికుడు గర్వపడవలసిన రోజు అని, జిల్లాలోని అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ప్రమాద రీత్యా మరణించిన 102 కార్మికుల కుటుంబాలకు సుమారు 60 కోట్ల రూపాయలు, సహజ మరణం పొందిన 223 కార్మికుల కుటుంబాలకు సుమారు 24 కోట్ల రూపాయలు, పెళ్లి ప్రోత్సాహం కింద 993 మందికి సుమారు 30 కోట్ల రూపాయలు, ప్రసూతి ప్రోత్సాహం





కింద 1 వేయి 646 మందికి సుమారు 49 కోట్ల రూపాయలు, దివ్యాంగత్వం పొందిన వారికి సుమారు 68 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు మే డే వార్షికోత్సవంలో భాగంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మికులకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం జరుగుతుందని, నైపుణ్యం లేని కార్మికుల నైపుణ్యం పెంపొందించేందుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని కార్మికుల భద్రత, హక్కులను కాపాడడం కోసము ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో త్వరలోనే ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతుందని, అసంఘటిత కార్మికులు చనిపోతే వారి కుటుంబానికి ఇచ్చే నగదును 15 లక్షల రూపాయలకు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సింగరేణిలోని ఒప్పంద కార్మికులకు 5 వేల రూపాయల బోనస్ ఇవ్వడం జరిగిందని, 2 లక్షల 50 వేల రూపాయల లోపు ఆదాయం ఉన్న సింగరేణి రిటైర్డ్ కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆహార భద్రత, విద్య ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వ పథకాలు రూపొందించడం జరిగిందని, ప్రభుత్వం కార్మికులకు, రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అనంతరం కార్మిక శాఖకు చెందిన బి.సత్యనారాయణ, ఉపాధి కల్పన క్రింద వై. రమేష్ (ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్) , ఉత్తమ ఎస్టాబ్లిష్మెంట్ క్రింద ఓరియంట్ సిమెంట్-దేవాపూర్, ప్రత్యేక కేటగిరీ (బాల కార్మిక) క్రింద శివాజీ (7 తరగతి విద్యార్థి, జడ్.పి.హెచ్.ఎస్. టేకుల బస్తి, బెల్లంపల్లి) లకు అవార్డులు అందజేశారు. తదనంతరం జిల్లాలోని 16 మండలాలకు ఏం ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనుల కోసం పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మంజూరు చేసిన కంప్యూటర్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 1, 2026:**
వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, హాజీపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్పు, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దింపాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి దావూద్.

**జన సముద్రం న్యూస్, ఏటూర్ నాగారం, మే 1.**
ఏటూరు నాగారం మండలం కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయం, సిఐటియు ఆధ్వర్యంలో వై జంక్షన్, ప్రభుత్వ హాస్పిటల్ తోపాటు మండలంలో ఉన్న వివిధ గ్రామలలో మేడే కార్యక్రమంలో పాల్గొని కార్మికులు ఐక్యంగా ప్రజా కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పార్టీ మండల కార్యదర్శి చిటమట రమేష్ అధ్యక్షతన మేడే కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ హాజరై మాట్లాడుతూ కార్మికుల పోరాటాల్లో నుంచి పుట్టింది మేడే, సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గం, శ్రమ జీవులు ప్రపంచ వ్యాప్తంగా 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వేలాదిమంది



ప్రాణాలర్పించారు. 1886 మే1వ తేదీన చికాగో నగరంలో చిందిన కార్మికుల ఎర్రని రక్తపు మడుగులో నుండి పుట్టిన జెండా ఈ ఎర్ర జెండా ఎంతో మంది కార్మికుల ప్రాణ బలిధానాల నుండి కార్మికుల సాధించుకున్న హక్కులను కాలారస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక పెట్టుబడి దారి సామ్రాజ్యవాద నియంత నిరంకుశత్వ పాలకులను గద్దెదించాలని వారి విధానాలవల్ల కార్మికులు చాలా రకాల దోపిడీకి గురి అవుతున్నారని అన్నారు. పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూరెలా పనిగంటల సమయాన్ని 8 గంటల నుండి 12గంటలకు పెంచడం కనీస వేతనం లేకపోవడం ఉద్యోగం. ఆరోగ్య భద్రత లేకుండా సంఘంగా ఉండే హక్కు లేకుండా, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే శ్రామికులందరిని ఈ ప్రభుత్వాలు శారీరక. మానసిక దోపిడీ చేస్తూ పాలన చేస్తున్నాయని ప్రజలు, కార్మికులు ఐక్యంగా సంఘటిత పోరాటాలు చేసి మన హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఈ దేశంలో పరిపాలించిన ఏ ఒక్క పాలకులుగాని ప్రభుత్వాలు గాని కార్మికులకు పిలిచి హక్కులు కల్పించిన దాఖలాలు లేవని, కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వాలు పతనం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి, సిపిఎం పార్టీ మరియు సిఐటియు కార్మిక సంఘం నాయకులు వసంత నాగయ్య, రమేష్, బాలోజు రమేష్ .కొండల్. సర్వర్. నర్సింగరావు. రమణయ్య. పి కృష్ణ. గౌస్. ఏరియా హాస్పిటల్ స,తీ సుష్మా, స్టాఫ్ నర్స్ నాగదేవి, శారద,వెంకటేశ్వర్లు, హాస్పటల్ సిబ్బంది నర్సింహ రావు, గంగాధర్, సునిల్, కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామీణ నిరుపేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం






**...డాక్టర్ సుప్రియ**

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మే 1**
గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను అందించడమే తన లక్ష్యమని డాక్టర్ సుప్రియ అన్నారు. మహబూబ్నగర్ ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాల నుండి ఆమె వైద్య వృత్తిలో ఎంబీబీఎస్ పట్టాను పొందారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాల డీన్ డీన్ కనకరాజు కనకరాజు చేతుల మీదుగా ఆమె మెడికల్ గ్రాడ్యుయేషన్ లో అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కాన్వకేషన్ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎస్వీఎస్ మెడికల్ కళాశాల ఫౌండర్స్ రామ్ రెడ్డి, వెంకట్రెడ్డి, కేజే రెడ్డి , కృష్ణారెడ్డి, సూపరిండెంట్ హరి ప్రసాద్ రెడ్డి,డీన్ కెపి జోషి , చైర్మన్ కనకరాజు, ప్రొఫెసర్ ఎంవిరెడ్డి. మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమైనదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యంగా వైద్యులు సేవలు కొనసాగించాలని వారు పేర్కొన్నారు. డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ చినతనం నుండే తనకు డాక్టర్ కావాలని కోరిక ఉండేదని తాను అనునిత్యం పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ సుప్రియ అన్నారు. తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులు కే వెంకటయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అయిన తన తల్లి అలివేలు కు మంచి పేరు తీసుకువచ్చేలా వైద్య సేవలను కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సీనియర్స్ సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్, అంజన తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఊపిరి తీస్తారా? నిజం రాస్తే నరహత్యలా?

- హైదరాబాద్ ఆర్ట్స్ కాలేజీ వద్ద జర్నలిస్టుల భారీ క్యాండిల్ ర్యాలీ
- హంతకులను ఎన్కౌంటర్ చేయాలి: పాశం యాదగిరి
- బాధిత కుటుంబానికి రూ. కోటి సాయం ప్రకటించాలి: కె. కోటేశ్వరరావు
- వెంటనే 'జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్' తీసుకురావాలని డిమాండ్

**హైదరాబాద్, జనసముద్రం న్యూస్ :**
తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ సాక్షిగా జర్నలిస్టులు ఆగ్రహజ్వాలలు వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, కె. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా "జర్నలిస్టులకు



రక్షణ కల్పించాలి", "నిజం రాస్తే నరహత్యలా?" అంటూ చేసిన నినాదాలతో క్యాంపస్ దద్దరిల్లింది.

**ప్రజాస్వామ్యానికి ప్రమాదం: పాశం యాదగిరి**

ర్యాలీని ఉద్దేశించి సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియాపై దాడులు పెరగడం ఆందోళనకరమన్నారు. నిజాలను వెలికితీస్తున్న జర్నలిస్టులను టార్గెట్ చేస్తున్నారని, ఇలాంటి హంతకులను ఎన్కౌంటర్ చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు.

**రూ. కోటి ఆర్థిక సాయం అందించాలి: కె. కోటేశ్వరరావు**

మరో ముఖ్య అతిథి కె. కోటేశ్వరరావు మాట్లాడుతూ.. అవినీతిని ప్రశ్నించే గొంతును నొక్కేయడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. హత్యకు గురైన జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ. కోటి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్



చేశారు. రాజకీయ నాయకులు, అధికారులు మాఫియాలకు అండగా నిలవడం వల్లే ఇలాంటి ఘాతుకాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

**భయం నీడలో కలం..**

ఈ నిరసనలో పాల్గొన్న యువ జర్నలిస్టులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. "నిజం రాయాలా? లేక ప్రాణాలు కాపాడుకోవాలా?" అనే సందిగ్ధంలో ఉన్నామని వాపోయారు. తక్షణమే 'జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్' అమలులోకి తీసుకురావాలని, జర్నలిస్టులపై దాడులు చేసేవారికి కఠిన శిక్షలు పడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థి సంఘాల నేతలు పాల్గొని జగన్మోహన్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు.

# ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ ఫ్రూట్స్ మర్చస్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దం నాగేందర్ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ

**జన సముద్రం న్యూస్ మే 2 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్**
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడను పురస్కరించుకొని హుజూర్నగర్ పట్టణంలో ఫ్రూట్స్ అసోసియేషన్ ఐఎన్టియుసి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో మేడే జెండాలను ఆవిష్కరించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ మున్సిపల్ చైర్మన్ బొంత గాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక యూనియన్ల పేదల యొక్క మిల్లు కార్మికుల యొక్క వ్యవసాయ కార్మికుల యొక్క చిరు వ్యాపారం యొక్క హక్కుల కోసం పోరాటానికి వారి వెంట ఉండి కార్మికులకు పేదలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు హుజూర్నగర్ నియోజకవర్గంలో గౌరవ మంత్రివర్యులు స్థానిక శాసన సభ్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వాన అభివృద్ధి ఫలాలు అందుతాయని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అసోసియేషన్ అధ్యక్షుడు మద్దం నాగేందర్ నాగమణి ఉపాధ్యక్షులు గౌని లింగరాజు



కార్యదర్శి భానోత్ వెంకటేశ్వర్లు ఎస్.కె ఉస్మాన్ చాంద్ బాషా నాగులు మీరా అబ్దుల్లా రంభాని స్వప్న తారాబి రవి నాయకులు మేళ్లచెరువు ముక్కంటి ఎరగాని

# ఈరోజు కల్వకుర్తిలో ఎల్ఐసి ఆఫీసులో మేడే సంబరాలు జరుపుకోవడం జరిగింది




**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మే 1**
జెండా ఆవిష్కరణ స్వీట్లు కేకు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ఐసి మేనేజర్ భాస్కర్ రెడ్డి గారు , యూనియన్ అధ్యక్షులు పాష ప్రవీణ్ రాజ్ , శ్రీకర్ , ఆంజనేయులు , శ్రీనివాసులు , రాహుఫ్ , శేఖర్ గౌడ్ , ఎస్కే కాజా మల్లేష్ భారీ సంఖ్యలో కార్మికులు ఎల్ఐసి స్టాప్ ఎల్ఐసి ఏజెంట్స్ కార్మికులు పాల్గొనడం జరిగింది

# ఎల్కతుర్తి సిపిఐ పార్టీకి మద్దతు ఇవ్వండి -- జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పిలుపు

- శనిగరపు రాజ్‌కుమార్, సిపిఐ మండల కార్యదర్శి

**ఎల్కతుర్తి మే 01 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం, సమ సమాజ స్థాపన లక్ష్యంగా సిపిఐ పార్టీ బ్రిటిష్ పాలనకు; వ్యతిరేకంగా పోరాడిందని తెలిపారు. ఆ సమయంలో నాయకులు, కార్యకర్తలపై కుట్ర కేసులు పెట్టి జైలుకు పంపడం, మరణదండనలు విధించడం వంటి కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ సిపిఐ పోరాటంలో అగ్రగామిగా నిలిచిందని గుర్తుచేశారు. స్వాతంత్రం అనంతరం బ్యాంకుల జాతీయీకరణ, ఎల్ఐసి, రవాణా, రైల్వేలు, విద్య, వైద్య రంగాలను ప్రభుత్వ పరిధిలో కొనసాగించాలని సిపిఐ పోరాటాలు సాగించిందని



చెప్పారు. భూ సంస్కరణల కోసం పోరాడి లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర సిపిఐదేనని పేర్కొన్నారు. తెలంగాణలో నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించి వేలాది గ్రామాలను విముక్తి చేసినట్లు తెలిపారు. ఈ పోరాటంలో అనేక మంది కమ్యూనిస్టు నాయకులు ప్రాణత్యాగం చేశారని అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పిస్తూ, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు పెరిగాయని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ ప్రజల అవసరాలను విస్మరిస్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను వేగంగా ప్రజలకు అందించడంతో పాటు దేవాదుల ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో సిపిఐ చేపట్టే ప్రజా ఉద్యమాలకు మద్దతు ఇచ్చి, విరాళాలు అందించి పార్టీని బలోపేతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు ఊట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, శనగరపు రాజ్‌కుమార్, కామెర వెంకటరమణ, నిమ్మల మనోహర్, మర్రి విజయ్, సర్పంచ్ కర్రె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి,

●రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధు కర్ మే 1, 2026:





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పక్కడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పవర్ సరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు, నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తి పెంపు, ప్రభుత్వ పథకాల వినియోగాన్ని విస్తరించడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. 4వ తేదీన జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నేల నమూనాల సేకరణ చేపట్టి, వాటిని పరీక్షించి రైతులకు వారి భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకునేందుకు మార్గదర్శకాలు అందించాలని, రైతు నమోదు చేపట్టాలని తెలిపారు. 5వ తేదీన ఉద్యాన పంటల ప్రోత్సాహం, నూనె గింజల పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచే చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని, విభిన్న పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయం పెంపుపై దృష్టి సాధించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. 6వ తేదీన రైతులకు తక్షణ, దీర్ఘకాలిక పంట రుణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో మౌలిక సదుపాయాలు, కనీస మద్దతు ధర విధానం, మార్కెట్ కమిటీ వినియోగంపై రైతులకు వివరించాలని, 7వ తేదీన ఆధునిక వ్యవసాయ పద్ధతులలో భాగంగా వ్యవసాయ డ్రోన్ ప్రదర్శనలు, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కుసుమ్ పథకంపై రైతులకు వివరించి, సౌర శక్తి వినియోగంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. 8వ తేదీన పశు సంవర్థక, మత్స్యశాఖల ఆధ్వర్యంలో పశువుల జాతి మెరుగుదల, చేపల ఉత్పత్తి పెంపు, వేసవి కాలంలో పశువుల సంరక్షణపై రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, 9వ తేదీన నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు, పొదల తొలగింపు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించే విధానాలపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోయే సీజన్‌లో ధాన్యం ఉత్పత్తి అంచనా సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉండగా ప్రభుత్వం 90 లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరుగగా, ఇప్పటి వరకు కనీస మద్దతు ధర కింద రైతులకు 581 కోట్ల 72 లక్షల రూపాయల చెల్లింపులు జరిగాయని తెలిపారు. ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సాధించేందుకు ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, కార్మికుల అందుబాటు, గోనె సంచుల సరఫరా, హార్వెస్టర్ యంత్రాల వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తూ సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని రైస్ మిల్లుల సామర్థ్యం, మొక్కజొన్న కొనుగోళ్ల పరిస్థితులపై సమీక్షించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సమీకరణను మరింత బలోపేతం చేయాలని, పనితీరు తక్కువగా ఉన్న మండలాలు, గ్రామ పంచాయతీలను ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షణ చేపట్టి, లక్ష్య సాధన దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నమోదు చేసిన అన్ని క్రియాశీల కూలీలకు ఉపాధి కల్పించడం, ప్రతి నివాస ప్రాంతంలో పనులు ప్రారంభించడం, వేసవి దృష్ట్యా ప్రతి పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ పనుల జాబితాలో కనీసం 20 కూలీ ఆధారిత పనులు ఉండేలా చూడాలని, ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు. కూలీల హాజరు, పనితీరు మెరుగుపర్చడానికి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి, పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో సర్పంచ్ సమక్షంలో క్రియాశీల కూలీలతో సమావేశాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ చర్యల ద్వారా ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలై, గ్రామీణ కూలీలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేనిపక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాసుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ నెల 3న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా తీసుకోవడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి డిజిటల్ పరికరాలు అనుమతించడం జరగదని, పరీక్ష రాసే అభ్యర్థుల తనిఖీ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణాపై పోలీస్, రెవెన్యూ, తపాలా శాఖల అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కొరకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.జనగణన అధికారి భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ జనగణన -2027లో భాగంగా మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గడన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఇందుకుగాను అవసరమైన సామాగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని, 95 శాతం కేటాయించిన ప్రకారంగా అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, యువత స్వీయ గణన చేసుకునేలా అవగాహన కల్పించాలని, టామ్ టామ్, దినపత్రికలు, ఛానల్ ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. 33 ప్రశ్నలకు సరైన సమాధానం అందించాలని, స్వీయ గణన ప్రక్రియ అనంతరం వచ్చిన సంఖ్యను భద్రపరచుకుని గణన అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో అందించేలా ప్రజలకు వివరించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. పంట ఉత్పత్తులు, ధాన్యం కొనుగోలు, విభిన్న పంటల సాగు, ఆదాయ అభివృద్ధి అంశాలపై రైతులకు వివరించి అభివృద్ధి దిశగా ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేసి రైతుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి 81 శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కూలీలకు నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో పని దినాలు కల్పించి పని ప్రదేశాలలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమ నిర్వహణలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో తగు చర్యలు చేపడతామని తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారుల సమన్వయంతో జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరో ఇస్తే వచ్చిన వరం కాదు,పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని,

●కార్మిక శక్తికి బాసటగా నిలిచిన మే డే,

●మేడే సందర్భంగా సిఐటి యు, సిపిఎం జెండాలు ఆవిష్కరణ,

జనసముద్రం న్యూస్ ఎర్రుపాలెం, 01



శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానం ఎవరో ఇస్తే వచ్చిన వరాలు కాదని చికాగో పట్టణంలో కార్మికులు నెత్తురు చిందించి ప్రాణ త్యాగం చేసి సాధించుకున్నారని కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల వలన కార్మికులను బానిసలుగా మార్చబోతుందని 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మికుల లోకాని కే మార్గదర్శకంగా నిలిచిన మే డే సందర్భంగా ఎరుపాలెం మండల పరిధిలోని ములుగుమాడు గ్రామంలో గల రైస్ మిల్లు కార్మికులు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన ఎరుపాలెం రింగ్ సెంటర్ నందు ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో వర్కర్స్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని భీమవరం, మీనవోలు, బంజర, రామపురం,వెంకటాపురం, మామునూరు, గుంటుపల్లి గోపవరం వివిధ గ్రామాలలో సిఐటియు,పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కరణల ముసుగులో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కు ఊడిగం చేసే సేవలో నాలుగు లేబర్ కోడ్ లను తెరపైకి తెచ్చారని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు తిరగబడటం వలన నిలిపివేశారని అన్నారు. కష్టజీవులు తమ ఆవేశాన్ని పోరాటంగా మార్చుకొని కార్మిక శక్తి చరిత్రను తిరగరాసి సాధించుకున్న వారి హక్కులను కబలిస్తే సహించేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికుల అణచివేతకు ప్రతిఘటన సమాధానమని హక్కులు అడిగితే వచ్చే వి కాదని పోరాటాల ద్వారానే సాధించవచ్చు అని అన్నారు. కార్మికులు సాధించుకున్న హక్కులను నిలబెట్టుకోవాలంటే మౌనంగా ఉంటే సరిపోదని కార్మికులు మే డే ను స్ఫూర్తిగా తీసుకొని పిడికలి బిగించి ఐక్యమత్యంగా పోరాటాల ద్వారానే ఏదైనా సాధించవచ్చున ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దూదిగశీ బసవయ్య గంతాల నాగేశ్వరరావు, సుధా రాణి,పసాల జార్జి టెన్షన్, కుర్ర వెంకట రామయ్య, నక్కా పుల్లారావు, లాల్,పాకిర్, హిమ్మమ్, కన్నెబోయిన శ్రీను, బేతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల మెరుగైన జీవన విధానానికి ప్రభుత్వం కృషి,





●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 1, 2026:

జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పిల్లలలో ఏర్పడే జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, ఎదుగుదల అంశాలలో ఎదురయ్యే సమస్యలన పరిష్కరించి మెరుగైన జీవన విధానం అందించేందుకు ప్రభుత్వం చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటుచేసిన బాల భరోసా కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేద వ్యాస్, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలతో ఏర్పడే జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, ఎదుగుదల లోపాలను అధిగమించి పిల్లలకు మెరువైన జీవన విధానం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పిల్లలలో వ్యాధులను నియంత్రణ దిశగా వ్యాక్సినేషన్ అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న వారిని గుర్తించి సరైన వైద్య చికిత్స, పౌష్టికాహారం అందించడం ద్వారా సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రం నుండి పాఠశాల స్థాయి వరకు విద్యార్థుల ఎదుగుదలపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మహిళ, శిశు ప్రత్యేక వారం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 974 అంగన్వాడీ కేంద్రాలలో ఆర్ బి ఎస్ కే వైద్య బృందాలు పర్యటించి సుమారు 38 వేల 700 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి, ఇందులో 21 మంది పిల్లలను గుర్తించి వారికి సూపర్ స్పెషాలిటీ వైద్యులచే వైద్యం అందించడం జరుగుతుందని, 14 సంవత్సరములు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ ఇప్పించడం ద్వారా క్యాన్సర్ ను రాకుండా నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిడిపిఓలు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఆర్ బి ఎస్ కే వైద్యులు, బాలల సంరక్షణ విభాగం అధికారి ఆనంద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మార్కెట్ యార్డ్ వద్ద మొక్కజొన్నల కొనుగోళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీ టి ఎస్ దివాకర్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 01,



మొక్కజొన్నలు, ధాన్యం కొనుగోళ్ళు వాటి ట్రాన్స్పోర్ట్ మరియు గోడౌన్ లలో దిగుమతులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ఇబ్బందులను గుర్తించి స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు గారికి తెలియజేసిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు. ఇట్టి విషయమై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం మొక్కజొన్న కొనుగోళ్ళు మరియు ట్రాన్స్పోర్ట్,గోడౌన్ నిల్వలకు సంబంధించిన విషయం లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి వీలైనంత త్వరగా మొక్కజొన్నలు, ధాన్యం కాంటాలను మరియు గోడౌన్లకు తరలించే భాద్యత తీసుకోవాలని నూతన కలెక్టర్ శ్రీ టి ఎస్ దివాకర కు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు భట్టి గారి ఆదేశాల మేరకు ఈరోజు మధ్యాహ్నం మధిర మార్కెట్ ను సందర్శించిన జిల్లా నూతన కలెక్టర్ మధిర మార్కెట్ యార్డు లో గల ఓపెన్ గోడౌన్ లు మరియు ఎర్రుపాలెం మండలం లో గల మార్కెట్ యార్డు గోడౌన్లలో మొక్కజొన్న నిల్వలకు అనుకూలంగా ఉన్నాయా అని అడుగగా అనుకూలంగా ఉన్నాయని ట్రాక్టర్ల ద్వారా ట్రాన్స్పోర్టింగ్ చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని చైర్మన్ బండారు నరసింహారావు కోరారు ఈ విషయంలో సానుకూలంగా జిల్లా కలెక్టర్ స్పందించిదీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఈరోజు సాయంత్రం కల్లా తయారు చేసి రెండు రోజుల్లో మొక్కజొన్నలను గోడౌన్ లకు తరలించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ దివాకర వీరి వెంట డిఎమ్ఓ ఎండి అల్లీమ్, తాహసిల్దార్ ఆర్ రాంబాబు, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి గారికి జిల్లా కలెక్టర్ గారికి మధిర నియోజకవర్గ రైతు సోదరులు పక్షాన ధన్యవాదాలు కృతఘ్నుతలు తెలియజేసిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు.

## బెంగాల్‌లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్



పశ్చిమ బెంగాల్ లోని 15 పోలింగ్ కేంద్రాల్లో రీ-పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. డైమండ్ హార్బర్‌లోని 4, మగ్రాహట్ పశ్చిమ్‌లోని 11బూత్‌లలో శనివారం తిరిగి పోలింగ్ చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ బూత్‌లన్నీ దక్షిణ 24 పరగణాల జిల్లా పరిధిలోకి వస్తాయి.బుధవారం జరిగిన రెండో దశ పోలింగ్‌లో.. మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పోటీ చేస్తున్న డైమండ్ హార్బర్ ప్రాంతంతో పాటు మగ్రాహట్ పశ్చిమ్‌లోని పలు బూత్‌లలో ఈవీఎం బటన్లను టేప్‌తో కప్పి ఉంచినట్లు భాజపా (దీజీూ) ఆరోపించింది. పలు పోలింగ్ బూత్‌లతో 'కమలం గుర్తు' కనిపించకుండా చేసి, ఓటేయకుండా అధికారులు అడ్డుకుంటున్నారని భాజపా ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఘటనపై దర్యాప్తు చేసిన ఈసీ ఆయా పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఫల్తా నియోజకవర్గంలోని మరో 30బూత్‌లలో కూడా మళ్లీ పోలింగ్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే దీనిపై ఈసీ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు.

## దరిపల్లి వెంకన్నకు గౌరవ డాక్టరేట్.

●సెనేట్ ఆఫ్ సెరంపూర్ యూనివర్సిటీ నుండి "డాక్టర్ ఆఫ్ మినిస్ట్రీ" పట్టా.

మెదక్ జిల్లా, ప్రతినిధి, మే 01 (జనసముద్రం న్యూస్):-





చిన్నకోడూర్ మండలం గంగాపురం గ్రామానికి చెందిన దరిపల్లి వెంకన్న గౌరవ "డాక్టర్ ఆఫ్ మినిస్ట్రీ" పట్టాను పొందారు.

సిద్దిపేట పాస్టరేట్‌లో మిషనరీలు చేసిన సేవ, గ్రామ సంఘాల్లో పరిచర్య, సిద్దిపేటలో విద్య, వాణిజ్యం, "అల్ కమాన్ చరిత్ర" మీద చేసిన పరిశోధనకు గాను 28-4-2026న పశ్చిమ బెంగాల్‌లోని సెనేట్ ఆఫ్ సెరంపూర్ విశ్వవిద్యాలయం నుండి ఈ గౌరవ పట్టాను పొందుకున్నారు. దీంతో గ్రామ ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు.వెంకన్న చిన్నప్పటి నుండి మిషన్ స్కూల్‌లో చదువుకున్నారు. అమ్మానాన్న కూలి పని చేసేవారు. పేద కుటుంబానికి చెందినప్పటికీ పలుసార్లు ఆటల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొన్నారు. పాఠశాల, జేడీసీసీ కల్చరల్ సెక్రటరీగా కూడా సేవలు అందించారు.

## బాలకృష్ణ- కొరటాల కాంబో ఫిక్స్..

# మాస్‌కు మళ్లీ పండగ



టాలీవుడ్‌లో మరో క్రేజీ మాస్ కాంబో ఫిక్స్ అయింది. బాలకృష్ణ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో సినిమా రానున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. నేడు ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. "అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది" అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. దర్శకుడు ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశారని త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని టీమ్ తెలిపింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. ఇందులో బాలయ్యకు జోడీగా నయనతార నటిస్తున్నట్లు సమాచారం.



# రెండో వారంలో.. రెండో పాటతో!

'ది ప్యారడైజ్' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు నాని. ఆయన నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నారు. సుధాకర్ చెరుకూరి నిర్మాత. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి బయటకొచ్చిన "ఆయా షేర్.." పాటకి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇందులోని రెండో గీతాన్ని విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. మే రెండో వారంలో దీన్ని బయటకు వదలనున్నారని.. ఇదో ప్రేమ గీతంగా ఉండనుందని సమాచారం. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమాని ఆగస్టు 21న థియేటర్లలోకి తీసుకు రానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. దీనికి తగ్గట్లుగానే మే చివరి నాటికి చిత్రీకరణ పూర్తి చేయాలన్న లక్ష్యంతో చిత్ర బృందం షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఛావా హీరో... 'మహావతార్'?

గతేడాది 'ఛావా' సినిమాలో శంభాజీ మహారాజ్ పాత్రలో థియేటర్లలో రుద్ర తాండవం చేసి బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో రికార్డు సృష్టించాడు బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్. ఇప్పుడాయన పరశురాముడిగా మరో శక్తిమంతమైన పాత్రలో తెరపై అదరగొట్టడానికి సన్నద్ధమవుతున్నారు. విక్కీ ప్రధాన పాత్రలో అమర్ కౌశిక్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'మహావతార్'. తాజాగా ఈ సినిమాని 2027 జనవరిలో పట్టాలెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. "వచ్చే సంవత్సరమంతా 'మహావతార్' షూటింగ్‌కే సమయాన్ని కేటాయించనున్నాడు విక్కీ. దీన్ని ఆయన జీవితంలో ఒక్కసారి మాత్రమే వచ్చే ప్రాజెక్ట్‌గా భావిస్తున్నాడు. అందుకు తగ్గట్లే ఇందులోని తన పాత్ర కోసం శారీరకంగా తనని తాను మార్చుకోవడానికి ఆరు నెలలు శిక్షణ తీసుకోబోతున్నాడ"ని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# అందుకే సీఈఓలు గోల్ఫ్ ఆడతారు: మాధవన్

గోల్ఫ్ కేవలం ఆట మాత్రమే కాదని.. అది ఆడితే క్రమశిక్షణ అలవడుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని నటుడు మాధవన్ అన్నారు. తన కెరీర్‌పై ఈ ఆట ప్రభావాన్ని తాజాగా వివరించారు. షూటింగ్ సమయంలో చుట్టూ జనం ఉన్న ప్రాంతాల్లో ఏకాగ్రత కోల్పోకుండా ఉండడానికి ఈ క్రీడ తనకెంతో సహాయపడుతుందని తెలిపారు. ముఖ్యంగా నటనలో, వ్యక్తిగత జీవితంలో నిలకడగా, ఏకాగ్రతతో ఉండటానికి గోల్ఫ్ బాగా ఉపయోగపడుతుందన్నారు."ప్రపంచంలో మీతో మీరు పోటీపడే ఏకైక ఆట గోల్ఫ్. ఇందులో మరెవరితోనూ పోటీ ఉండదు. ఏకాగ్రతతో ఆడాలి. పర్ఫెక్ట్ షాట్ కొట్టడం పైనే దృష్టిపెట్టాలి"అని మాధవన్ అన్నారు. ఈ ఏకాగ్రతే తనకు పాత్రలో లీనమవడానికి ఉపయోగపడిందని చెప్పారు. బిలియనీర్లు, పెద్ద కంపెనీల సీఈఓలకు కూడా ఈ ఆటపై ఆసక్తి ఎక్కువని మాధవన్ అన్నారు. గోల్ఫ్ ఆడేటప్పుడు ఒక వ్యక్తి ఒత్తిడిలో ఎలా స్పందిస్తాడనే విషయం తెలుస్తుందని చెప్పారు. ఓటమి ఎదురైనప్పుడు తన తప్పును అంగీకరిస్తాడా.. లేదంటే ఇతరులపై నిందలు వేస్తాడా అనేది ఈ ఆటతో బయటపడుతుందని అన్నారు. దీనివల్ల భావోద్వేగాలు అదుపులో ఉంటాయని తెలిపారు.



# సినీ నటి అషురెడ్డి కేసు.. మీడియాకు హైకోర్టు ఆదేశాలు

కొన్ని రోజులుగా సినీ నటి అషురెడ్డి వార్తల్లో ఉన్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై ధర్మేంద్రను పెళ్లి చేసుకుంటానని మోసగించిందన్న ఆరోపణలతో సీసీఎస్‌లో ఆమెపై కేసు నమోదైంది. దీనిపై ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాజాగా ఈ కేసు విషయంలో మీడియాకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆమె పరువుకు భంగం కలిగించే వార్తలను ప్రసారం చేయకూడదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ అషు రెడ్డి ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు."గత కొన్ని రోజులుగా నాపై మీడియా, సామాజిక మాధ్యమాలు, కంటెంట్ క్రియేటర్లు నిరాధార కథనాలను ప్రసారం చేస్తున్నారు. ప్రస్తుతం నాపై వచ్చిన ఆరోపణల కేసు కోర్టు పరిధిలో ఉంది. నా పరువుకు భంగం కలిగించే కంటెంట్‌ను ప్రసారం చేయొద్దని హైకోర్టు ఆదేశాలిచ్చింది. కోర్టు ఆదేశాలను గౌరవించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నా ప్రైవసీకి భంగం కలిగించవద్దని మీడియాను, నెటిజన్లను కోరుతున్నాను. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆ అభ్యంతరకర పోస్టులను తొలగించాలని, కొత్తవి ప్రచురించకుండా సహకరించాలని కోరుతున్నా. నాకు సపోర్ట్ చేస్తున్న వారికి ధన్యవాదాలు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయి" అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు.



# అన్‌స్టాపబుల్... సావిత్రి

బాక్సాఫీసు వద్ద విజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది కథానాయిక కీర్తి సురేశ్. ఈ ఏడాది కూడా వరుస చిత్రాలలో నటిస్తూ మంచి జోరుమీదుందీ తార. ఈ నేపథ్యంలో తాజాగా తమిళంలో రానున్న ఆమె కొత్త చిత్రం 'సత్తియవాన్ సావిత్రి'ని సామాజిక మాధ్యమాలలో ప్రకటించింది. ఈ మేరకు 'ప్రశాంతతో కూడిన ముఖం... అన్‌స్టాపబుల్ ఫోర్స్.. ఇప్పుడిది ఆమె ఆట..' అనే వ్యాఖ్యలతో ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించింది. కీర్తి సురేశ్, దర్శకుడు మిస్కిన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రమిది. ప్రవీణ్ ఎస్ విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. విడుదలైన ఈ పోస్టర్‌లో కీర్తి వివాహిత మహిళగా న్యాయవాదుల మధ్య సీరియస్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో బాల శరవణన్, చారుకేశ్, శిల్పా మంజునాథ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఉత్కంఠభరితమైన కోర్టు రూమ్ డ్రామా నేపథ్యంలో రూపొందిస్తున్నట్లు సమాచారం.

## ఎల్కతుర్తి మీడియా ప్రతినిధులకు మే డే శుభాకాంక్షలు



- కార్మిక హక్కుల సాధనకు మే డే ప్రాముఖ్యం వెంకటేష్
- ఆర్టీసీ విలీనంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాత్ర కీలకం

ఎల్కతుర్తి, మే 01(జనసముద్రం)

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా పత్రికా విలేకరులు, మీడియా రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ, మే డే అనేది కార్మిక వర్గానికి హక్కులు, గౌరవం సాధించిన చారిత్రాత్మక దినమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులు చేసినసమ్మె ద్వారా తమ హక్కులను సాధించుకుని, ఆర్టీసీని ప్రభుత్వ సంస్థగా విలీనం చేసుకునే దిశగా ముందడుగు పడిందని అన్నారు.



సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్

ఈ ఒప్పందం సాధనలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చర్చల ద్వారా కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడుతూ ఆర్టీసీ మనుగడకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన కృషి అభినందనీయమని తెలిపారు.మే డే సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్మికులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం దామర గ్రామంలో ఘనంగా
## దేశ అభివృద్ధికి కార్మికులే వెన్నెముక: శ్రీకాంత్ యాదవ్



ఎల్కతుర్తి మే 01 ,(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామర గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి.ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులతో కలిసి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారు సమాజానికి వెన్నెముకలాంటివారని కొనియాడారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీజేపీ పార్టీ ఎల్లప్పుడూ శ్రమజీవుల పక్షాన నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.చికాగో అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం స్థానిక కార్మికులను శ్రీకాంత్ యాదవ్ ఆత్మీయంగా కలుసుకుని మేడే శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తే అడ్డుకుంటాం - ఏఐఎస్ఎఫ్

- ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- ముందస్తు అడ్మిషన్లు అరికట్టడంలో విద్యాశాఖ అధికారుల వైపల్యం
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు

జనసముద్రం న్యూస్ ఉరవకొండ మే 1

విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే నియోజకవర్గ వ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉరవకొండ పట్టణం లోని స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే అన్ని గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు.అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ ఆయా పాఠశాలల యొక్క అడ్మిషన్ల పాంప్లెట్లను పంచుతూ పబ్లిసిటీ చేసుకుంటూ పేద ప్రజల దగ్గరికి వెళ్లి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకునే విధంగా



ప్రయత్నిస్తున్నారన్నారు.
జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ముందస్తు అడ్మిషన్ల ప్రచారానికి అడ్డుకట్ట వేసి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోని ఆయా పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నటువంటిప్రైవేట్ విద్యాసంస్థలను అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. .
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు రఘు ,లాలు స్వామి, సహాయ కార్యదర్శి సాగర్ నాయకులు వంశీ, రాజు, శివకృష్ణ, శాంతికుమార్, షమీర్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

## ఒంటిమిట్ట నూతన సిఐ వెంకటేశ్వర్లును కలిసిన ప్రజాప్రతినిధులు



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,మే 1:

ఒంటిమిట్ట సర్కిల్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ వెంకటేశ్వర్లును శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రతినిధి సాలబాద్ బుజ్జి, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మండపం పల్లె ఎంపిటిసి భాష తదితరులు సిఐను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.
మండల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణ, యువతలో అవగాహన, గ్రామీణ ప్రాంతాల్లో రాత్రివేళల్లో భద్రతా చర్యలు వంటి అంశాలను ఈ సందర్భంగా సిఐ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను సమయానికి



పరిష్కరించేందుకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని వారు తెలిపారు.
ఈ సందర్భంగా నూతన సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఒంటిమిట్ట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. సమస్యలు ఏవైనా ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కృషికి ప్రజల ప్రశంసల వెల్లువ

- ఎల్కతుర్తిలో కోర్టు స్థాపనకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నేతల పాలాభిషేకం
- న్యాయ సేవలు ఇక స్థానికంగానే అందుబాటులోకి
- ఐదు మండలాల ప్రజలకు కోర్టు వల్ల ప్రయోజనం
- అంబేద్కర్ కూడలి వద్ద కార్యక్రమం నిర్వహణ
- కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం

ఎల్కతుర్తి మే 01 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపిన సందర్భంగా రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పట్టుదలనిరంతరకృషికిప్రశంసలువెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రికి పాలాభిషేకం నిర్వహించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఏ ఎం సి చైర్మన్ సూకినే సంతాజి, మాట్లాడుతూ, వేలేరు భీమదేవరపల్లి ధర్మసాగర్ కమలాపూర్ ఎల్కతుర్తి మండలాల ప్రజలకు ఈ కోర్టు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు న్యాయ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ఇకపై స్థానికంగా అందుబాటులో ఉండే విధంగా కోర్టు ఏర్పాటు కావడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషి ఫలితంగా ఈ కోర్టు ఆమోదం పొందడం పట్ల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ గోలి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు, సర్పంచులు బత్తిని రవీందర్ గౌడ్, ఘనబోయిన రాజు యాదవ్, గొల్లపల్లి సంపత్, ముప్పు శ్రీనివాస్, ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి సుధాకర్ గౌడ్ రావుల రమేష్, తౌటం నరేందర్, మన్నూర్తి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, శనిగరం వెంకటేష్, బొంకూరి యాదగిరి, శనిగరం సాహూ, అడ్వకేట్ గడ్డం విష్ణువర్ధన్, గడ్డం సంజీవ్, బొజ్జ గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదాలతో ఎల్కతుర్తిలో ఘనంగా మేడే ఉత్సవాలు

- కార్మిక హక్కుల దినంగా మేడే నిర్వహణ
- చికాగో అమరవీరులకు ఘన నివాళులు
- ఎర్రజెండా స్ఫూర్తితో పోరాటాలకు పిలుపు
- కార్మిక-రైతు ఐక్యతే లక్ష్యం: సిపిఐ
- లేబర్ కోడ్ల రద్దుకు డిమాండ్
- వామపక్ష ఐక్యతతోనే హక్కుల సాధన

ఎల్కతుర్తి, మే 01(జనసముద్రం)

భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) మండల సమితి ఆధ్వర్యంలో మండలంలోని గోపాల్పూర్, కేశవాపూర్, బావుపేట్, పెంచికల్పేట్ తదితర గ్రామాలతో పాటు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికుల పర్వదినం, హక్కుల దినంగా గుర్తింపు పొందిన మేడేను పురస్కరించుకుని సిపిఐ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం, మెరుగైన పని



పరిస్థితులు, వేతనాల పెంపు కోసం పోరాడి అమరులైన కార్మికులకు ఘనంగా నివాళులు అర్పించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ ఊట్కూరు రాములు మాట్లాడుతూ, చికాగోలో ప్రారంభమైన కార్మిక పోరాటాల ఫలితంగా ఎర్రజెండా పుట్టుకకు దారితీసిందని, సుత్తి-కొడవలి చిహ్నం కార్మిక-రైతు ఐక్యతకు ప్రతీకగా నిలిచిందన్నారు.అదే స్ఫూర్తితో భారతదేశంలో కార్మిక చట్టాల పరిరక్షణ, రైతుల సంక్షేమం కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు.సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్ జెండా ఆవిష్కరించారు. సమావేశంలో మర్రి శ్రీనివాస్, వేముల కృష్ణకర్, డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్, రేణికుంట్ల సాంబయ్య తదితరులు మాట్లాడుతూ వామపక్ష పార్టీల ఐక్యత అవసరాన్ని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్సాహభరిత వాతావరణంలో “ప్రపంచ కార్మికులారా ఏకంకండి” నినాదాలతో మేడే అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తండా మొండయ్య, ఆరేపల్లి చంద్రమౌళి, వేముల కుమారస్వామి తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రాధాన్యతా రంగాలలో తీసుకొంటున్న వినూత్న చర్యలు
## అభినందనీయం తిరుపతి ఎకనామిక్ రీజియన సి.ఈ.ఓ ముఖేష్ కుమార్ మీనా.

- పారిశ్రామిక అభివృద్ధి ద్వారా జిల్లా ప్రగతికి మార్గం సుగమం.
- రాష్ట్ర ఎకానిమి 2.4 ట్రిలియన్ లక్ష్యంగా ఆసరమైన చర్యలు తీసుకోవాలి.
- జిల్లాలో పరిశ్రమలు, పోర్టులు, గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు విషయాలు వివరించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.

నెల్లూరు, మే ఒకటి, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

జిల్లా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పారిశ్రామికంగా, ప్రాదానత్యా రంగాలలో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి అభినదనీయమని తిరుపతి ఎకనామిక్ రీజియన్ సి.ఈ.ఓ ముఖేష్ కుమార్ మీనా అన్నారు.
శుక్రవారము స్థానిక కలెక్టర్ కార్యాలయములోని తిక్కన ప్రాంగణములో రెవిన్యూ డివిజినల్ అధికారులు, జిల్లా అధికారులతో తిరుపతి ఎకనామిక్ రీజియన్ సి.ఈ.ఓ ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని మూడు ఎకనామిక్ రీజియన్



లుగా వర్గీకరించారని అవి విశాఖపట్నం,అమరావతి మరియు తిరుపతి గా ఉన్నాయన్నారు. తిరుపతి ఎకనామిక్ రేజియన్ లో నెల్లూరు తో సహా 9 జిల్లాలు ఉన్నాయన్నారు.ప్రతి రీజియన్ ఓ ఎపెక్స్ కమిటి, స్క్రీనింగ్ కమిటీలు ఉంటాయన్నారు.
తొలిసారిగా నెల్లూరులో ఈ సమావేశం నిర్వహించడం జరిగిందాన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ప్రణాలికలు సిద్ధం చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో తగు పరిశీలనలు జరిపి జిల్లా అబివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధికి జిల్లా యంత్రాంగం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తీసుకొంటున్న చర్యలను ఆయాన అభినందించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో మాట్లాడి ఆయా శాఖలు తీసుకొంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరిచారు. జిల్లా కు భారీ పరిశ్రమలు రానున్నాయని అందులో బి.పి.సి.యల్ ,కంపెనీ సుమారుగా 96,000 వేల కోట్ల పెట్టుబడి ప్తనున్నాడని దానికీ కావలసిన భూసేకరన 6 వేల ఎకరాలకు గాను 4,200
ఎకరాలు సేకరించడం జరిగిందన్నారు. అలాగే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బహరు ను త్వరలో మత్స్యకారులకు అందించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జివ్వలదిన్నె వద్ద ఏర్పాటు చేయనున్న సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెనీ,మరియు దగదర్తి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం , రామాయ పట్నం, కృష్ణ పట్నం పోర్టులు గురించి మరియు క్రిస్ సిటి ఏర్పాటు గురించి వివరించారు.
ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి విజయకుమార్, సి.పి.ఓ నరశింహారావు, రెవిన్యూ డివిజినల్అధికారులుఅనూషా,పావని,సత్యనారాయణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సగర్వంగా నిలబడి సర్కారు బడి జెండా ఎగిరింది!

- ఇది ఏ కార్పోరేట్ స్కూల్ అడ్వర్టైజ్మెంట్ కాదు!
- మొట్ట మొదటిసారిగా మనం చూస్తున్న అక్షర శిఖరాలపై మన ‘ప్రభుత్వ‘ జయ కేతనం!

నెల్లూరు, మే ఒకటి, జనసముద్రం జిల్లా ప్రతినిధి

ఒకప్పుడు “సర్కారు బడి“ అంటే కేవలం పేదరికం నిండిన గోడల మధ్య అక్షరాలు నేర్చుకునే చోటు మాత్రమే అనే అపోహ ఉండేది. కానీ నేడు సీన్ మారింది. కార్పొరేట్ సంస్థల ధన ప్రవాహం ముందు, అంకితభావంతో కూడిన ప్రభుత్వ విద్యా వ్యవస్థ తన సత్తా చాటుతోంది. నేటి దిన పత్రికలో మనం చూస్తున్న ఈ ప్రకటన కేవలం ఫోటోల సమాహారం కాదు అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల ఆత్మవిశ్వాసానికి నిదర్శనం.
ఈ ప్రకటనలో కనిపిస్తున్న విద్యార్థుల మార్కులు చూస్తుంటే ఆశ్చర్యం కలగక మానదు. 600కు 596, 595 మార్కులు సాధించడం అంటే అది సామాన్యమైన విషయం కాదు. అది విద్యార్థి పట్టుదల, ఉపాధ్యాయుల కృషి, మరియు ప్రభుత్వ ప్రోత్సాహం ఈ మూడూ కలిసిన త్రివేణి సంగమం అయినప్పుడే సాధ్యం.
నిల‘బడి‘ గెలిచారు: “సగర్వంగా నిలబడి“ అన్న నినాదానికి తగ్గట్టుగానే, గ్రామీణ ప్రాంతాల నుంచి



వచ్చిన ఈ చిన్నారులు నేడు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు.
లీప్ (LEAP) తీసుకున్న విద్యా ప్రమాణాలు: శిక్షణలో నాణ్యత పెరగడం వల్లే టెన్త్ రిజల్ట్స్‌లో ప్రభుత్వ బడులు బెస్ట్ అనిపించుకుంటున్నాయి.
అయితే LEAP అనే కార్యక్రమం ఆకాశం నుంచి దిగి రాలేదు. దీని వెనుక ఉంది ఒక స్పష్టమైన దార్శనికత. విద్యా రంగంలో సమూల మార్పు తీసుకురావాలని నిర్ణయించుకున్న మంత్రి నారా లోకేష్ విద్యను కేవలం బడ్జెట్ అంకెగా కాకుండా, ప్రతి పిల్లవాడి హక్కుగా చూసిన దృష్టికోణం ఈ ఫలితాల్లో కనిపిస్తోంది. నాణ్యమైన మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల శిక్షణ, జవాబుదారీతనం వీటన్నింటినీ ఒకే దారిలో నడిపించిన పరిపాలన దక్షత ఈ మార్కుల్లో ప్రతిఫలిస్తోంది.
“అమ్మలా శిక్షణ.. నాన్నలా రక్షణ.. స్నేహపూర్వక బోధన“ ఈ పదాలు వినడానికి ఎంత బాగున్నాయో, ఆచరణలో అంతకంటే గొప్ప ఫలితాలను ఇచ్చాయి. ఒక విద్యార్థికి బడి అనేది రెండో ఇల్లు కావాలి. ఈ ప్రకటనలోని విద్యార్థుల చిరునవ్వులే సాక్ష్యం వారు కేవలం ఒత్తిడితో చదవడం లేదు, ఇష్టపడి చదువుతున్నారు.
వసతులతో పాటు నాణ్యమైన భోజనం కూడా అందడంవల్లవారుఏకాగ్రతతోచదవగలుగుతున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలు, మున్సిపల్ హైస్కూల్స్ నుంచి వస్తున్న ఈ ఫలితాలు సామాన్య మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ విద్యపై భరోసానిస్తున్నాయి.
లక్షలు పోసి కార్పొరేట్ స్కూళ్లలో చదివిస్తేనే ర్యాంకులు వస్తాయనే భ్రమను ఈ గ్రామీణ ప్రాంత విద్యార్థులు పటాపంచలు చేశారు. అపారమైన మేధాశక్తిమనసర్కారుపిల్లల్లో ఉందని నిరూపించారు. తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఆలోచించే తల్లిదండ్రులకు, ఈ అక్షర యోధుల విజయగాథలే దిక్సూచి.ప్రభుత్వ బడులే.. ప్రగతికి గడపలు!

# నెల్లూరులో తెలుగుదేశం పార్టీ మహానాడుకి స్థలాల పరిశీలన

- పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ
- అనువైన స్థలాల ఎంపికపై సుధీర్ఘ కసరత్తు
- ఇఫ్కో భూములు, రేగడి చెలిక వద్ద 110 ఎకరాల స్థలాలను పరిశీలించిన నేతలు
- కోవూరును సెలెక్ట్ చేస్తే అది మా అదృష్టంగా భావిస్తాం - ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



నెల్లూరు, మే ఒకటి, జన సముద్రం జిల్లా ప్రతినిధి

నెల్లూరులో తొలిసారి నిర్వహించ తలపెట్టిన తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు నిర్వహణకు అనువైన స్థలాలను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డిప్ర ప్రభాకర్‌రెడ్డి, కోవూరుప్ర ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీమతి ప్రశాంతమ్మ పరిశీలించారు. రాష్ట్రదేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తదితరులతో కలిసి శుక్రవారం కోవూరు జాతీయ రహదారి సమీపంలో ఇఫ్కో భూములు, రేగడి చెలిక వద్ద 110 ఎకరాల స్థలాలను పరిశీలించారు. పరిశీలనలో రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కనీస వేతనాల కార్పొరేషన్ ఛైర్మన్ పెల్లకూరు శ్రీనివాసులురెడ్డి ఇతర నేతలు తదితరులు ఉన్నారు. స్థలాలను పరిశీలించిన అనంతరం వివరాలను కేంద్ర పార్టీకి వివరించనున్నారు. కేంద్ర పార్టీ టీం మరొకసారి పరిశీలించి అన్నిటికీ అనువైన స్థలాన్ని ఫైనల్ చేస్తారు. ఇఫ్కో కిసాన్ సెజ్ స్థలాలను పరిశీలించిన అనంతరం అక్కడి మ్యాప్‌లను కూడా పరిశీలించారు. అక్కడి నుంచి నెల్లూరు రూరల్ పరిధిలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న స్థలాల పరిశీలన చేయడం జరిగిందని, మిగతా ప్రాంతాల్లో కూడా పరిశీలన చేస్తారన్నారు. కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, మహానాడు వంటి గొప్ప కార్యక్రమం ఇక్కడ జరిగితే అది ఈ నియోజకవర్గ అభివృద్ధికి మరింత బలం ఇస్తుందన్నారు. కోవూరు ఎంపికైతే అది తమ అదృష్టంగా భావిస్తామన్నారు.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం
# ఆయుష్ వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్



(జన సముద్రం) (నాయక్ )(రాజుపాలెం) :

మండలం కొండమోడు నందు సబ్ డివిజనల్ కరెంట్ ఆఫీస్ దగ్గర అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆయుర్వేద వైద్య శిబిరం పై అధికారుల ఆదేశానుసారము పి జగదీశ్ ప్రాంతీయ ఉపసంచాలకులు ఆదేశానుసారము మే డే సందర్భంగా డాక్టర్ ఆర్ శ్రీనివాస ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి ఆధ్వర్యంలో కార్మికులకు వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ సందర్భంగా కార్మికుల అందరికీ శుభాకాంక్షలు తెలియపరుస్తూ 8 గంటల పని ఎనిమిది గంటల నిద్ర 8 గంటల వినోదము ఉండాలని కార్మికుల కొట్లాడే సాధించుకున్న రోజే మేడే అని దాని గుర్తుగా మేడ ఉత్సవాలు జరుపుకుంటారని తెలియపరచి ఆరోగ్యం పైన అవగాహన కల్పించే ఎండాకాలం కాబట్టి తగిన జాగ్రత్తలు పాటించాలని గంట గంటకు మంచినీరు జావా కొబ్బరినీళ్లు మజ్జిగ సబ్జా గింజనీరు నిమ్మకాయ రసము మొదలగునవి తీసుకోవాలని తెలియపరిచి అక్కడికి వచ్చిన కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ముఖ్య అతిథి కార్మిక నాయకులు శ్రీనివాస్ అచ్చితరావు కోటేశ్వర్ నాయక్ వారి ద్వారా ఆయుర్వేద మందులను పంపిణీ చేయడం జరిగింది. దీర్ఘకాలిక వ్యాధులకు సీజన్లో వచ్చే వ్యాధులకు తరుణ్ వ్యాధులకు సుమారుగా 98 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కోటయ్య కట్ట శ్రీనివాస్ అంజి నాయక్ తిరుమల నాయక్ రమణమ్మ పార్వతి మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో మరియు ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు

# కూటమి నాయకుల ఆధ్వర్యంలో
# పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం

- పదవ తరగతి ఫలితాల్లో కుక్కునూరు మండలం విద్యార్థుల ప్రతిభ.
- డివిజన్ మొదటి స్థానం అంబటి సాక్షి.



కుక్కునూరు ది. 01 మే 2026
(జన సముద్రం ప్రతినిధి మణికంఠ.

గురువారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కుక్కునూరు మండలంలో మారుమూల గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. కుక్కునూరు మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన అంబటి సాక్షి అనే బాలిక 584 మార్కులతో డివిజన్ మరియు మండల ప్రథమ స్థానాలలో నిలిచింది. పోచారపు జెస్సి 540 మార్కులతో తృతీయ స్థానంలో కోమళ్ళ జ్ఞాన దీపిక మూడో స్థానంలో నిలిచారు. కుక్కునూరు కస్తూరిబా బాలికల విద్యాలయంలో 100% ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మండల ఖ్యాతిని నలుధిస్తుల వ్యాపింపజేసిన విద్యార్థులను కూటమ నాయకులు వారి ఇండ్లకు వెళ్లి ఘనంగా సత్కరించి వారికి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిసేట్టి నాగేశ్వరరావు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషకం అందించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ బాల బాలికలు అందరూ కూటమి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్య ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న విప్లవత్మక చర్యలవలనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలియజేశారు. కావున ఈ కూటమి ప్రభుత్వం అందించే పథకాలను అందుకొని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిసేట్టి యుగంధర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, చుంచు సత్యనారాయణ, సరిహద్దు సత్యనారాయణ, పిచ్చుక రాజు, మాజీ వైస్ ఎంపీపీ బొల్లు కృష్ణార్జున రావు, జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, మోదుపరపు వెంకన్నబాబు, భారతీయ జనతా పార్టీ కుక్కునూరు మండల ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గంధం నాగరాజు, సీతారామయ్య, జగదీష్, ప్రసాద్ స్థానిక కూటమి నాయకులు, పాఠశాలల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

# కంభం వాసవి విద్యానికేతన్‌కు ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఘన విజయం




కంభం మే 1 (జన సముద్రం న్యూస్)

కంభం పట్టణంలోని వాసవి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్‌సీ2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభను చాటుకున్నారు.

పాఠశాలలో ఎన్. నెమలిగుండ్ల విష్ణువర్ధన్ రెడ్డి 595 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, సాదియా బేగం, ఎన్. చంద్రికలు తలో 592 మార్కులు సాధించారు. ఏ. అఖిల, జి. సాయి శరణ్యలు తలో 590 మార్కులు పొందారు.

ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను, వారికి తోడ్పాటునందించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించింది. విద్యార్థుల విజయం పాఠశాల కృషికి నిదర్శనమని సెక్రటరీ & కరస్పాండెంట్ గోళ్ళ సుబ్బరత్నం (బాబు) తెలిపారు. విద్యలో ఎల్లప్పుడూ ముందంజలోనే వాసవి విద్యానికేతన్ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# మహానాడు ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కోటంరెడ్డి సోదరులు







- నెల్లూరు జిల్లా కేంద్రంలో ఇప్పటికే 90 శాతం హోటల్స్, గెస్ట్ హౌస్ లు, మండపాలను బుక్ చేసిన కోటంరెడ్డి సోదరులు
- నెల్లూరు జిల్లా కేంద్రంలో హోర్డింగ్స్ మొత్తం బుకింగ్
- గతంలో నారా లోకేష్ పర్యటనను మించి మహానాడు ను విజయవంతం చేసేందుకు ప్రయత్నాలు
- సమాచారం తెలిసిన నిమిషాల్లోనే కోటంరెడ్డి సోదరుల పకడ్బందీ ప్రణాళిక
- నెల్లూరులో మొట్టమొదటిసారిగా మహానాడు

- మహానాడులో అందరికంటే ముందుగా కోటంరెడ్డి సోదరులు
- నెల్లూరు, మే ఒకటి, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
- 90 శాతం రూమ్ లు బుక్ చేసిన కోటంరెడ్డి సోదరులు
- మహానాడు ఏర్పాట్లలో కోటంరెడ్డి సోదరులు
- హోర్డింగ్స్ మొత్తం కైవసం
- నెల్లూరు రూరల్ లేదా కోవూరులో టీడీపీ మహానాడు
- పెద్ద ఎత్తున టౌన్ బస్సులు, స్కూల్స్ వ్యాన్లు, బుకింగ్

మే 1 (జన సముద్రం న్యూస్)

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు వేదికను చివరి నిమిషంలో మార్పు చేశారు. నెల్లూరుకు వేదికను మారుస్తున్నట్లు పార్టీ అధిష్టానం నుంచి సమాచారం అందిన వెంటనే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పగడ్బందీ ప్రణాళిక రచించారు. మహానాడు ఏర్పాట్లను వారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. నెల్లూరు జిల్లాలో మొట్టమొదటిసారిగా మహానాడు ను నిర్వహిస్తుండడంతో మహానాడుకు వచ్చే అతిథులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా జిల్లా కేంద్రంలోని 90 శాతం హోటల్స్, గెస్ట్ హౌస్ లు, మండపాలను వారు క్షణాలలో బుక్ చేశారు. ప్రతి ఒక్క హోటల్ యజమానికి ఫోన్ చేసి ఈనెల 20 నుంచి 30 వరకు జిల్లా కేంద్రంలో 90 శాతం హోటల్స్ రూములు కోటంరెడ్డి సోదరులు ముందుగానే రిజర్వ్ చేయించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్ర నేతలు, నేషనల్ మీడియా రాష్ట్ర మీడియా నెల్లూరుకి రానున్న నేపథ్యంలో వారికి అతిథి మర్యాదల్లో ఎటువంటి లోటుపాట్లు ఏర్పడకుండా ఉండేందుకు ముందుగానే ఏర్పాట్లలో జాగ్రత్త పడ్డారు

**జిల్లా కేంద్రంలో హోర్డింగ్స్ బుకింగ్**

నెల్లూరు జిల్లా కేంద్రంలో మొత్తం హోల్డింగ్స్ కోటంరెడ్డి సోదరులు బుక్ చేసారు. మహానాడుకు సంబంధించిన భారీ ఫ్లెక్సీలు , హోర్డింగ్స్ ను వారు ఏర్పాటు చేయనున్నారు. పబ్లిసిటీ ఏమాత్రం తగ్గకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. గతంలో నెల్లూరు రూరల్ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నారా లోకేష్ పర్యటనను వేలాది మందితో దిగ్విజయంగా కోటంరెడ్డి సోదరులు నిర్వహించారు. దానిని మించి మహానాడు ను విజయవంతం చేయాలన్న లక్ష్యంతో వారు పనిచేస్తున్నారు.

**అన్ని సాధారణ కార్యక్రమాలు రద్దు**

ప్రతిష్టాత్మకంగా నెల్లూరు జిల్లాలో మహానాడు జరగనున్న నేపథ్యంలో కోటంరెడ్డి సోదరులు కీలక బాధ్యతగా క్రియాశీలకంగా వ్యవహరిస్తూ రోజువారి అన్ని సాధారణ కార్యక్రమాలను రద్దు చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రూరల్ నియోజకవర్గం అత్యవసర సమావేశం నిర్వహించి అందుకు అనుగుణంగా సూచనలు జారీ చేశారు. పూర్తిస్థాయిలో మహానాడు ఏర్పాట్లు పైనే వారు దృష్టి సారించారు. మహానాడు వేదిక నెల్లూరు రూరల్ లేదా కోవూరులో ఖరారు కనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# రామవరప్పాడు పటేల్ నగర్‌లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

- నియోజకవర్గవ్యాప్తంగా 40,368 మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు వెల్లడి
- విజయవాడ రూరల్ మండలంలో 10,400 మందికి రూ.4.70 కోట్ల విలువైన పెన్షన్ల పంపిణీ





గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి సురేష్

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు పటేల్ నగర్‌లో అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. స్వయంగా ఇంటి వద్దకే వెళ్లి లబ్దిరులకు నేరుగా పెన్షన్లు అందచేశారు.

నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 40,368 మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందులో భాగంగా విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాల్లోనే 10,400 మందికి సుమారు రూ. 4.70 కోట్లను అందజేసినట్లు తెలిపారు. రామవరప్పాడు గ్రామ ప్రజలు ఈ నెలలోగా ఆస్తి పన్నులు చెల్లిస్తే 5 శాతం రాయితీ లభిస్తుందని సూచించారు. రామవరప్పాడు సచివాలయం-3 భవన పరిస్థితిపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భవనం శిథిలావస్థకు చేరుకుని, ప్రజలు కూర్చునే కనీస సౌకర్యాలు కూడా లేవని మండిపడ్డారు.

గత ప్రభుత్వ హయాంలో పాలన అస్తవ్యస్తంగా సాగిందని విమర్శిస్తూ, తొమ్మిది మంది సిబ్బంది ఉన్న రామవరప్పాడు సచివాలయం-3 లో మార్చి నెలలో కేవలం 28 సమస్యల పరిష్కారం జరగడం పనితీరుకు నిదర్శనం అని అన్నారు. సిబ్బంది కేటాయింపులో తీవ్ర అసమానతలు ఉన్నాయని పేర్కొన్న ఆయన, 2,300 ఓట్లు ఉన్న గూడవల్లిలో 10 మంది సిబ్బంది ఉంటే, 50 వేల జనాభా ఉన్న రామవరప్పడులో కేవలం 27 మంది మాత్రమే ఉండటం అన్యాయం అన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సిబ్బంది పునర్వ్యవస్థీకరణపై చర్చించి పరిష్కారం సాధిస్తానని హామీ ఇచ్చారు. సచివాలయాల్లో ఆన్లైన్ లో సెలవుల నమోదు లేకపోవడం, ఇన్వర్డ్-అవుట్వర్డ్ రిజిస్టర్లు, పబ్లిక్ గ్రీవెన్స్ బుక్స్ నిర్వహణలో నిర్లక్ష్యం పట్ల ఎమ్మెల్యేతీవ్రంగా స్పందించారు.

బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రోటోకాల్ పాటించకపోతే ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

అదేవిధంగా రామవరప్పాడు, ప్రసాదంపాడు వంటి జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు కామన్ సైట్లను ఆక్రమించుకోవడం వల్లే హెల్త్ సెంటర్లకు స్థలం లభించలేదని విమర్శించారు. అంబాపురంలో కోట్ల విలువైన భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ, ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

స్థలాభావం కారణంగా కీలక ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయని, రామోజీరావు ఫౌండేషన్ భవనం వంటి అవకాశాలు కోల్పోయామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల ఎంపీడీవో పార్థసారధి, గన్నవరం ఏయంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మూల్పురి సాయి కళ్యాణి, రామవరప్పాడు గ్రామ టిడీపీ ప్రధాన కార్యదర్శి మున్నంగి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లా ఆనంద్, పట్టపు చంటి, బొమ్మసాని అరుణ, నెక్కంటి శ్రీదేవి, మేకల స్వాతి, కొంగన రవికుమార్, బుద్ధవరపు పరశురామయ్య, ఇజ్జు రాము, గుజ్జర్లపూడి బాబురావు, బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, కళ్లేపల్లి రామకృష్ణ, రాంబాబు, మత్తె రాధాకుమార్, అప్పలరాజు, బాలు, రోశయ్య, అడ్డగిరి రామకృష్ణ, శాంతి, కళ్లేపల్లి సాయి రామరాజు, పరుచూరి నరేష్, కొసరాజు సాయి, గంపా శ్రీనివాస్, చల్లగాలి సునీల్, సొంగా సంతోష్, ఎల్ వెంకటేష్ , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు
# సిపిఐ ఎంఎల్ పార్టీ జెండాను ఆవిష్కరించిన పలివెల వీరబాబు






తూర్పుగోదావరి/ సీతానగరం/
మే 1/ జనసముద్రం న్యూస్ :

మండలంలోని సీపీఐ(ఎంఎల్) పార్టీ కార్యాలయం వద్ద మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శిపలివెలవీరబాబుజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో కార్మికులది కీలక పాత్ర అని, వారి హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు సభ్యులు సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందమూరి చిట్టి స్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుకూరి కృపమ్మ, మండల కమిటీ సభ్యురాలు అందూరి మరియమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి, సీతానగరం మహిళ ప్రెసిడెంట్ తవికి సునీత, ఆటో యూనియన్ కార్మికులు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ఒంటిమిట్టసిద్ధవటం మండలాల్లో 100% ఫలితాల జెండా ఎగరేసిన పాఠశాలలు

## విద్యార్థుల కృషికి ఉపాధ్యాయుల నిబద్ధత తోడై ఘన విజయం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,మే 1:**
పదవ తరగతి ఫలితాలకు సంబంధించి అధికారులు అందించిన వివరాల ప్రకారం ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో పలు పాఠశాలలు శాతం 100 ఫలితాలను సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాయి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంపొందిస్తూ, విద్యార్థులను మెరుగైన ఫలితాల దిశగా నడిపించిన ఈ పాఠశాలలు విద్యారంగానికి ఆదర్శంగా నిలిచాయి. కఠిన శ్రమ, సమయపాలన, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఒంటిమిట్ట మండలంలో 100% సాధించిన పాఠశాలలు:
ఒంటిమిట్ట మండల పరిధిలోని పాఠశాలలు ఈసారి అద్భుత ఫలితాలు నమోదు చేశాయి. ముఖ్యంగా
శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాల
పెన్నా హైస్కూల్
శ్రీ సాయి విద్యానికేతన్
ఈ మూడు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో ముందంజలో నిలిచాయి. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, రోజువారీ పునశ్చరణ తరగతులు, పరీక్షా నమూనా పేపర్లతో శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు విజయానికి దోహదపడ్డాయి.

సిద్ధవటం మండలంలో 100% సాధించిన పాఠశాలలు
సిద్ధవటం మండలంలో కూడా పలు విద్యాసంస్థలు శాతం 100 ఫలితాలను సాధించాయి. అందులో
శ్రీ నలంద ఉన్నత పాఠశాల
శ్రీ సాయి ఉన్నత పాఠశాల
సెయింట్ ఆంథోనీ పాఠశాల
విద్యార్థుల పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల అంకితభావం ఈ విజయానికి కీలక కారణమైంది. ముఖ్యంగా పేద కుటుంబాల విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించి వారిని ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దడం విశేషం.

విద్యా ప్రమాణాలకు కొత్త దిశ
ఈ ఫలితాలు గ్రామీణ విద్యా వ్యవస్థలో ఉన్న శక్తిని మరోసారి చాటిచెప్పాయి. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల కఠోర శ్రమ కలిసివస్తే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని ఈ పాఠశాలలు నిరూపించాయి.
స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాఠశాలల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.
మొత్తంగా, ఒంటిమిట్టసిద్ధవటం మండలాల్లో సాధించిన ఈ 100% ఫలితాలు విద్యా రంగానికి కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, ఇతర పాఠశాలలకు ప్రేరణగా నిలుస్తున్నాయి.

# కొత్త సీఐ, ఎస్ఐలకు కాంగ్రెస్ నాయకుల సన్మానం




**మార్కాపురం, మే 1 (జన సముద్రం న్యూస్)**
మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అల్తాఫ్ హుస్సేన్, పట్టణ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన విశ్వనాథ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా సన్మానించారు.
మంగళవారం మార్కాపురం పోలీస్ స్టేషన్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. నూతన అధికారులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, నాయకులు షామీల్, షేక్ మహబూబ్ సుభానీ, షేక్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.
శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులకు అండగా ఉంటామని డా. మహబూబ్ వలి తెలిపారు.

# కుక్కునూరు వేరుపాడు మండలాల్లో మేడే సందర్భంగా రెపరెపలాడిన కార్మిక సంఘాల జెండాలు

## సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎం.ఎల్ ప్రజా పందా అనుబంధ కార్మిక సంఘాల భారీ ప్రదర్శనలు






**కుక్కునూరు - వేలేరుపాడు ది 01 మే 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**
మే డే సందర్భంగా కుక్కునూరు మరియు వెలేరుపాడు మండలాలలో ప్రతి గ్రామం ఎర్రజెండాలతో రెపరెపలాడింది. మండలాలలో గల సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా ల అనుబంధ సంఘాలు అయినా ఏఐటియుసి, సిఐటియు, భగత్ సింగ్ ఆటో యూనియన్, అల్లూరి సీతారామరాజు హమాలీ యూనియన్, అంగన్వాడీ కార్యకర్తల సంఘం, ఆశ కార్యకర్తల సంఘం తదితర సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాలతో డీజే లతో కుక్కునూరు మండల కేంద్రంలో భారీ ప్రదర్శనలు ర్యాలీలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులంతా ఐకమత్యంతో పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలని తెలియజేశారు. పెట్టుబడిదారి ప్రపంచానికి పుట్టినిల్లు అయిన అమెరికాలో దాదాపు 140 ఏళ్ళ క్రితమే శ్రమ దోపిడి కార్మికులు ఉద్యమించినారు. తరతరాలు దోపిడిపై తిరుగుబాటు జరిగినప్పుడు చిందిన వెచ్చని నెత్తురు కేతనమై ఎగిసింది. 1886 మే 1 అమెరికాలోని (చికాగో) నగరం కార్మికులు దర్భర పరిస్థితి అనుభవిస్తున్న రోజులు అవి కార్మికులు రోజుకి 18 నుండి 20 గంటలు పనిచేస్తున్న దోపిడి కాలం అది పారిశ్రామిక విప్లవ ప్రారంభ దినాలలో, శ్రామికులు బానిసలుగా శ్రమించే వారు పాశ్రామిక వేత్తలు అధిక లాభాల కోసం 6,7 ఏళ్ళ పిల్లలతోను, మహిళలతోను, ఫ్యాక్టరీలలోను, గనులలోను పనిచేయించే వారు. కార్మికులు చాకిరి కొలుములలో
కుతుకుతలాడిపోయినా పట్టించుకున్న నాదుడే కనిపించలేదు. ఆ దోపిడి నుండి తిరుగుబాటు అగ్గిరాసుకుంది. రోజుకి 8 గంటలు పని విధానం కోసం చికాగో కార్మికులు 1886 మే 1న ఉద్యమించారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఐక్యమైన కార్మిక వర్గం చికాగో నగర విధుల్లో తమ హక్కులు కోసం నినదించింది ఈ పోరాటం, ఉద్యమం పెట్టుబడుదారులకి కాల్పులు జరిపించారు. ఈ కాల్పుల్లో కొంత మంది కార్మికులు పోలీసులు తూటాలకు బలి అయ్యారు. ఆ రోజు జరిగిన పోరాటంలో కార్మికుల యొక్క రక్తంతో తడిసిన ఎర్రజెండ ఏర్పాటు జరిగినది. ఆ రోజే కార్మికవర్గం చైతన్యం వెల్లువిరిసింది. చికాగో నగర వీధులలో ఉత్సాహవంతంగా కార్మికులు కదం తొక్కారు. ఆ రోజే ప్రపంచ కార్మిక దినోత్సవంగా "మేడే" ప్రసిద్ధికెక్కింది. ఏ దేశంలోనైనా సమాజ మార్పుకు చోదక శక్తి కార్మికవర్గమే, మన లాంటి వెనుకబడిన దేశాలలో కార్మికులు మరింత బాధ్యతగా వ్యవహించాల్సి ఉంటుంది. మెరుగైన సమాజం కోసం కార్మికవర్గం దీక్ష పూనాలి.
ఏఐటీయూసీ కుక్కునూరు కన్వీనర్ కొన్నె. లక్ష్మయ్య, ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా. శ్యామల, మడిపల్లి. రమణయ్య, పల్లెల.భిక్షం, వేకువ. సోమరాజు, మడకం. నవీన్, సోడే. నగేష్, ఉంగా, సోడే . రమేష్,ఆటో యూనియన్ అధ్యక్షులు ఖాదర్, సారంగి. శౌర్య
సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ , సిపిఎం మండల కమిటీ సభ్యులు పట్ల లక్ష్మయ్య, పులదాసు రమేష్, సిఐటియు కో.కన్వీనర్లు బాడీస సుజాత,కారం రాజేశ్వరి,మహమ్మద్ వలిపాషా,షేక్ వలిపాషా, నాయకులు పోచారపు వెంకటేశ్వర్లు, షేక్ సలీమ్ పాషా, మహబూబ్ పాషా,గంజి రాంబాబు, దార కృష్ణ, మెదవరపు రమాదేవి, కారం నాగలక్ష్మి, కాక కమల, బాపనమ్మ, అలివేలు,కడారీ తిరపతయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్, పార్టీ జిల్లా నాయకులు బి సత్యనారాయణ, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఎస్కేమున్ని, పార్టీ డివిజన్ మండల నాయకులు పెంకె వీరబాబు,సోడే అప్పారావు, మచ్చ సుభద్ర, మచ్చ ముత్తమ్మ, మిర్యాల సుజాత,సీత, మడివి ఆదయ్య, మడివి దేవయ్య,మడకం రాజు, హైకోర్టు న్యాయవాది బాచినేని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట సాయి పుట్టినరోజు సందర్భంగా

## వాసవి జాగృతి క్లబ్ పర్యవేక్షణలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం




**జనసముద్రంన్యూస్, కారంపూడి,మే 1:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల నగరేశ్వర స్వామి వారి మండపం వద్ద వాసవి జాగృతి క్లబ్ వారు నిర్వహించే చలివేంద్రం వద్ద శుక్రవారం నరమాలపాడు వాస్తవ్యులు యేచూరి మల్లిఖార్జునరావు ధర్మపత్ని పద్మావతి కుమారుడు వెంకట కృష్ణ సాయి పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం జరిగింది. ఈ మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా వాసవి జాగృతి క్లబ్స్ వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు, క్లబ్ అధ్యక్షులు కరాలపాటి. ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి కర్నాటి మహేష్, ట్రెజరర్ ఆతుకూరి భాస్కర్, క్లబ్ సభ్యులు మద్దు హనుమంతరావు, వెచ్చా వాసు, సూరే. పరమేశ్వరరావు, కరాలపాటి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# యర్రబాలెం లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మే1;**
మే నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో శుక్రవారం జరిగింది. ప్రతి నెల 1వ తేదీన ఇచ్చే పింఛన్ల పంపిణీ మే నెలలో కూడా 1వ తేదీ ఉదయాన్నే ఇవ్వడం జరిగింది. పట్లవీడు సచివాలయం ఉద్యోగి చెన్నకేశవులు అర్హులైన పింఛనుదారులకి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పింఛనుదార్లు పాల్గొన్నారు.





# ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడే శుభాకాంక్షలు తెలిపిన శివారెడ్డి




**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే1;**
ప్రతి కార్మికుడి జీవితంలో వెలుగులు విరజమ్మాలని కోరుకుంటూ... శ్రమనే నమ్ముకుని జీవిస్తున్న కార్మిక లోకానికి మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచాన్ని నడిపించేది ధనమో.. ఇంధనమో.. కాదు శ్రామికులు, కార్మికులే. ధనమై..ఇంధనమై... బ్రతుకు నావను నడిపిస్తున్నారు అని అన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళు





**- లక్కిరెడ్డి పల్లి మండలంలో సుమారు కోటి ముప్పై లక్షలతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం..**
**- 70 లక్షల విలువల గల అగ్నిమాపక నూతన వాహనం ప్రారంభం..**
**- అర్హులైన వారికి త్వరలో నూతన ఎన్టీఆర్ పెన్షన్ లు**
**- కూటమి పాలనలో రాయచోటి నియోజకవర్గంలో ఇప్పటివరకు 150 కోట్లతో వివద రకాల అభివృద్ధి పనులు పూర్తి చేశాం..**
**- మన ప్రభుత్వంలో జరిగే అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని నేతలకు పిలుపు**
**- ఏపీ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మంటుపల్లి రాంప్రసాద్ రెడ్డి..**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 1**
సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళతో రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు సూపరిపాలన అందిస్తున్నట్లు ఏపీ రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మండలంలోని కోటి 30 లక్షలతో సిసి రోడ్ల తో పాటు 70 లక్షల విలువగల నూతన అగ్నిమాపక వాహనాన్ని జిల్లా అగ్నిమాపక అధికారి ఆదినారాయణ రెడ్డి, స్థానిక మండల అధ్యక్షులు యనమల మదనమోహన్, ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్,యాదవ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, పోలిరెడ్డి సుబ్బారెడ్డి, గంగమ్మ ఆలయం చైర్మన్ వెంకటేశ్వర్లు, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి అగ్నిమాపక అధికారులు గుణశేఖర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి,సిబ్బందితో కలిసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ కి మాట్లాడుతూ గ్రామ సీమలు అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో గత 25 ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్నటువంటి గ్రామాలలో కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసి చూపించామన్నారు.
లక్కిరెడ్డిపల్లి మండలంలో నెలకొన్నటువంటి ప్రతి సమస్యను కూడా సానుకూలంగా స్పందించేలా అధికారులకు ఆదేశించామన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ కూడా త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తుగా చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. వెలిగల్లు జలాశయం ద్వారా చెరువుల నుండి భూగర్భ జలాలు పెంపొందడంతో పాటు రైతు సోదరులు కు కావలసిన సాగునీరు అందజేశామన్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి పోదాయ కనెక్షన్ ఇచ్చే కార్యక్రమం త్వరగా పూర్తిచేసేలా అధికారులకు గుత్తేదారులకు సూచించామన్నారు. అగ్ని ప్రమాదాలు ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక అధికారులు సిబ్బంది వాళ్లు అందించే సేవలు ఎలా కట్టలేనివని ఆయన అన్నారు.
ఈరోజు నూతన వాహనం మంజూరు కావడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.
ఏదైనా విపత్కర పరిస్థితుల్లో వారు ఎటువంటి ప్రాణ నష్టం ,ఆస్తి నష్టం జరగకుండా సేవలు అందించడం అమోఘమన్నారు. రాష్ట్ర కార్మిక సోదరులందరికీ ఆయన మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రమాదాల సమయంలో ఉపయోగపడే అగ్నిమాపక పరికరాలను అగ్నిమాపక అధికారులు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి వివరించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకటో తేదీ వస్తానే ఒక పండగ వాతావరణం లో పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో గ్రామ, మండల,నియోజకవర్గ స్థాయి నేతలందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. లక్షలాది మందికి వివిధ రకాలు వెంచర్లు అందజేసి సీఎం చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకు లాగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మన ప్రభుత్వంలో ప్రజలకు అందించే సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత మీదేనని ఆయన నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళ నాయకులు అధికారులు పాల్గొన్నారు..... కూటమి ప్రభుత్వం పాలనలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, యువ నాయకులు మౌర్యా రెడ్డి ల ఆధ్వర్యంలో లక్కిరెడ్డి పల్లి మండలంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నట్లు మండల అధ్యక్షులు యనమల మదనమోహన్ తో పాటు పలువురు టిడిపి నేతలు, ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు...

# అంగన్వాడీ కేంద్రంలో కిశోర్ వికాసం కార్యక్రమం




**అర్ధవీడు, మే 1 (జన సముద్రం న్యూస్)**
మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని అర్ధవీడు గ్రామంలో కోడ్ నెంబర్ 139 అంగన్వాడీ కేంద్రంలో కిశోర్ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ డి. రమీజాబి హాజరై మాట్లాడారు. విద్య ప్రాముఖ్యతతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే పోక్సో చట్టం ద్వారా బాలల రక్షణ, ఆర్థిక సాక్షరత, సోషల్ మీడియా వినియోగం, సైబర్ భద్రత, ఆరోగ్య హక్కులు, జీవన నైపుణ్యాలపై కిశోర బాలికలు, తల్లులకు వివరించారు.

# మహాభారత యజ్ఞానికి 50,000 ఇచ్చిన జనసేన నాయకుడు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి

**రామాపురం చిన్నసముద్రం న్యూస్ మే 1**
అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం లో జరుగుతున్నటువంటి మహాభారత యజ్ఞానికి ధర్మకర్త మద్దిరేవుల రమేష్ రెడ్డి ఆహ్వానం మేరకు విచ్చేసిన హసనాపురం మాజీ సర్పంచ్. జనసేన నాయకుడు పప్పిరెడ్డి మహేష్ రెడ్డి. మహాభారత విజ్ఞానికి. 50. వేల రూపాయలు విరాళంగా చలువ పందిరికిఇచ్చాడు ఈ కార్యక్రమంలో మద్దిరేవుల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.

**జనసముద్రం న్యూస్, మద్దిలపాలెం,విశాఖపట్నం,మే2,**
ప్రపంచవ్యాప్తంగానూ, దేశంలో, రాష్ట్రంలో దోపిడీ వ్యవస్థ రాజ్యమేలుతోందని, ఈ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐఎం విశాఖ జిల్లా సీనియర్ నాయకులు జి.వి.ఎన్.చలపతి కార్మికులకు పిలుపునిచ్చారు.
మేడే సందర్భంగా జివిఎంసి 22వ వార్డు పిఠాపురం కాలనీ సిపిఐఎం విశాఖ జిల్లా కార్యాలయం (కామ్రేడ్ సీతారాం ఏచూరి భవనం) వద్ద జెండావిష్కరణ జరిగింది. జి.వి.ఎన్. చలపతి, మరో సీనియర్ నాయకులు ఎస్. సుధాకర్లు జెండావిష్కరణ చేసారు. అనంతరం మాట్లాడుతూ చికాగో నగరంలో పరిశ్రమలో పనిచేసే కార్మికులు పనిగంటలంటూ లేకుండా తీవ్ర శ్రమ దోపిడీకి గురికావడంతో 8 గంటల పనిదినంకోసం చేసిన ఉద్యమం కార్మికులు, నాయకుల ప్రాణాలు తూటాలకు బలైందన్నారు. వారి త్యాగ ఫలితమే 8



గంటల పనిదినం అమలు అయ్యిందన్నారు. తరువాత కాలంలో అనేక పోరాటాలు చేసిన ఫలితంగా అనేక కార్మిక చట్టాలు, హక్కులు సాధించుకున్న విషయాన్ని గుర్తుచేసారు. నేటికి 140 సంవత్సరాలు అయినా కార్మికవర్గం పెట్టుబడిదారీ,సామ్రాజ్యవాదకోరల్లోచిక్కుకుపోయిందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం నేడు పెచ్చురిల్లి ధరలు భారీగా పెరగడం లేదా ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయి ప్రజలను కష్టాల్లో నెట్టాయన్నారు. నేడు దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వాలు కార్మిక హక్కులను రద్దుచేసి యజమానులకు అనుకూలంగా లేబర్ కోడ్స్ తెచ్చాయన్నారు.
ఉన్న హక్కులను కాపాడుకోవడానికే నేడు మరో పోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. 8 గంటల పనిని నేడు రాష్ట్రంలో 10 నుండి 12 గంటలు పనిచేయాలని, శెలవులు అవసరం లేదని, రోజు కూలి 160 రూ.లు ఉంటే సరిపోతుందని పాలకవర్గాలు చెబుతున్నాయన్నారు. మేడే అమలు వీరుల స్ఫూర్తితో హక్కుల రక్షణకై ఉద్యమించడమే మనముందున్న కర్తవ్యం అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి. కృష్ణారావు, జోన్ కమిటీ సభ్యులు కె.కుమారి, ఎం.చంటి, ముఠా యూనియన్ నాయకులు ఎన్.రమణ, వి.ఎన్. రెడ్డి, సూరిబాబు, ఆఫీస్ కార్యదర్శి జి. కాంతారావు, డివైఎఫ్ ఐ నాయకులు డి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 01**
రాజకీయాలకు అతీతంగా ప్రతి నెల 1 వ తేదీనా అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేయడం కూటమి ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్దిదారులదరికీ పింఛన్ అందజేసి.., స్థానికంగాఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలానే ప్రభుత్వ ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను ఆరా తీశారు.
**మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే జూలకంటి..!**
ఒప్పిచర్ల గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే జూలకంటిని గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు తన కుమార్తె



వెంకట శివ కోమలి తో వచ్చి పింఛన్ ముంజూరు విషయంలో ఎదురవుతున్న సమస్యను వివరించారు. పుట్టుకుతో ఆరోగ్యంగా ఉండి, జన్యు పర లోపంతో అంగవైకల్యం వచ్చిందని పాప తండ్రి చెప్పారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.., చిన్నారికి పింఛన్ కు అవసరమై ధృవీకరణ పత్రాలను అధికారులు జారీ



చేసి, తక్షణమే పింఛన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. దీంతో పాప తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సుందరయ్య స్ఫూర్తితో విప్లవ జ్యోతిని వెలిగిద్దాం

**జనసముద్రం న్యూస్, అగనంపూడి,విశాఖపట్నం,మే2,**
మేడే.. శుభాకాంక్షలు. 140 వ, చరిత్ర చికాగో నగరపు వీధుల్లో కార్మిక రక్తపు టేరులలో తటిసి ఎగసిన జండదిగో కార్ల్ మార్క్స్, ఎంగిల్స్, లెనిన్, స్టాలిన్, మావో, హోచ్ మాన్, సుందరయ్య వెలిగించిన విప్లవ జ్యోతిని ముందుకు తీసుకుపోదాం ! మేడే వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకం కాండోయ్ ! అని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్



సిఐటియు ఆధ్వర్యంలో గాజువాక అగనంపూడి జోన్లో నేతలు మేడే జెండాలు ఆవిష్కరించారు. గొలగాని అప్పారావు జోన్ బాధ్యులు, కార్యదర్శి, నక్క నాగరాజు అధ్యక్షులు, కేకులు, కట్ చేస్తూ, స్వీట్లు, బిస్కెట్లు, చాక్లెట్లు, కార్మికులకు పంచిపెట్టారు. అగనంపూడి జోన్ శానిటరీ సూపర్వైజర్ అమర్నాథ్, 85 వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ సీతారాం, ఒమ్మి సురేష్, క్లాప్ ఆటో డ్రైవర్, గొల్ల రాము మీనాక్షి, అరుణ, చిన్నమ్మలు, ఎస్. గణేష్ సత్యవతి, ఎన్ రాజు, సూరిబాబు, కనకరాజు, విజయ్, నామన అప్పారావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రిమండపల్లి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 1**
లక్కిరెడ్డిపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసినటువంటి రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు
ఈ సందర్భంగా మంత్రి వారితో స్థానిక నాయకులతో ఆప్యాయంగా పలకరిస్తూ అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేసి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. వృద్ధులు, విధవలు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్, అటవీ అభివృద్ధి చైర్మన్ ఎర్రగొల్ల రెడ్డయ్య యాదవ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎస్ఎండి సేఫినాయక్ మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయాలు సనాతన సాంప్రదాయాలకు నిలయాలు..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రం న్యూస్ ,మే 01**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,**
ఆలయాలు సనాతన సాంప్రదాయాలకు నిలయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం నూతన నిర్మాణాలకు ఎమ్మెల్యే జూలకంటి శంకుస్థాపన చేశారు.
ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్యాంకర్ చే తాగునీటి దాహార్తి తీర్చుతున్న అధికారులు.





**కుందుర్పి మే ,01, జన సముద్రం న్యూస్ :**
మండల పరిధిలోని కుందుర్పి గ్రామంలో గత వారం రోజు పాటు బీసీ కాలనీ, అంబేద్కర్ కాలనీల లో తాగు నీటి ఎద్దడిని ఆ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే కుందుర్పి మండలంలో అధికారులు, టిడిపి టౌన్ కన్వీనర్ రంగనాథ్ ఆధ్వరంలో గత రెండు రోజులుగా పై తెలిపిన రెండు కాలనీల లో వాటర్ ట్యాంక్ ద్వారా ఆ కాలనీ ప్రజలకు నీటి దాహార్తిని సరఫరా చేసి తీర్చారు. ఆ గ్రామంలో నీటి ఎద్దడితో తల్లిడేల్లిపోతున్న ఆ రెండు కాలనీ ప్రజలు కు నీటి దాహార్తి తీర్చినందుకు గ్రామస్తులు అధికారులను మరియు టిడిపి టౌన్ కన్వీనర్ రంగనాథ్ ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా మేడే వేడుకలు



**మొగల్తూరు మే 1 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**
మొగల్తూరు మండలం లో గాంధీ బొమ్మ సెంటర్ మరియు పలు చోట్ల శుక్రవారం మే డే వేడుకలు సిపిఎం పార్టీ (సిఐటియు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి, కార్మికులు జిందాబాద్ అంటూ నినాదాలతో సిపిఎం పార్టీ నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించారు.



మొగల్తూరు పలు కూడలిల యందు ఎర్ర జెండాలను ఆవిష్కరించి మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలతో వేడుకలు మార్మోగించారు.
ఈ కార్యక్రమమునకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ, ఆదూరీ సాంబమూర్తి, కొత్త విజయ్ కుమార్, కొత్తపల్లి నాగరాజు, పలువురు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్న కార్మిక పక్షపాతి

**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం, మే 2,**
ప్రపంచ కార్మిక దినోత్సవం ,మే, డే జ్ఞానాపురం లో ఘనంగా నిర్వహించారు,, ఈ కార్యక్రమం జగన్నన వీరాభిమాని ,,జ్ఞానాపురం కార్మిక నాయకులు బూర మహేంద్ర యాదవ్(మహి)ఆధ్వర్యంలో జరిగింది,, ఈ కార్యక్రమం సందర్భముగా మహేంద్ర మాట్లాడుతూ జగనన్న హయాంలో కార్మికుల కు న్యాయం జరిగిందని చేతి వృతి దారులకు మత్స్యకారా కార్మికుల కు ప్రతి సంవత్సరం వారి అకౌంట్ల లలో ప్రభుత్వం కొంత మొత్తని చెల్లించేదని కానీ ఇప్పుడు కూటమి హయాంలో అలాంటి సంక్షేమం లేదని చెప్పారు,,జగన్నన హయంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించడం జరిగిందని ముఖ్యంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను అడ్డుకోవడం జరిగిందని చెప్పారు,,
ఇప్పుడు కూటమి ప్రభుత్వం హయాంలో స్టీల్ ప్లాంట్



భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిందని చెప్పారు,,
ఈ కార్యక్రమంలో,భవన నిర్మాణా కార్మిక నాయకులు మేస్త్రి అప్పారావు,,నమ్మి ప్రకాష్,దాలిభాని చిన్న, కోటిబోయిన శ్రీను,కుంచం అప్పారావు, ట్రాన్స్పోర్ట్ నాయకులు కోరాడా వేలాంగిణి రాజు,ఎలక్ట్రీషియన్ కార్మిక సంఘం నాయకులు కోరాడ శౌరి,ఎస్సార్ కార్మిక సంఘం నాయకులు వీర బాబు, గుంత జోజీ, ఎస్ కిషోర్,తదితరులు హాజరయ్యారు,,

# మారంపల్లిలో 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ.
## పాల్గొన్న రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 1**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు పిలుపు మేరకు, రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పేదల సేవలో భాగంగా ద్వారకా తిరుమల మండలం మారంపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ , ద్వారకా తిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో పెన్షన్ అందజేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సారధ్యంలోనియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మారంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చిలుకూరి విశ్వేశ్వరరావు, స్థానిక గ్రామ నాయకులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు తమకు ఇంటి వద్దకే పెన్షన్ అందుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అర్ధరాత్రి గంజాయి పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్వరమ్మ.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం**
**ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.01.**
ఏసి ఎన్ఫోర్స్మెంట్ విజయవాడ వారి ఆదేశాల మేరకు మరియు ఈగల్ టీం సీఐ. ఎం.రవీంద్ర , వారి సిబ్బంది మరియు ఎక్సేంజ్ ఇన్ ఫార్మేట్ సీఐ. పి. వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో గుడివాడ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో లో తనిఖీలు చేసి సూరజ్ దిగల్ (ఒడిస్సా ),సోనాలి దిగల్ (ఒడిస్సా ) అనే ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి 10 కిలోల గంజాయిని స్వాధీన పరచుకుని, వారిరువురిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం



గుడివాడ ఎక్స్చేంజ్ స్టేషన్ కి అప్పగించి నారు.
ఈదాడుల్లో ఎస్సై.ఎం.రామశేషయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలే లక్ష్యం: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.



ఎన్టీఆర్ భరోసా పించన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**మే 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా చేరేలా కృషి చేస్తున్నామని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. శుక్రవారం నల్లజర్ల మండలం అచ్చన్నపాలెం గ్రామంలో నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం పథకాల పంపిణీకే పరిమితం కాకుండా, నేరుగా గ్రామ ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామస్థులు తమ దృష్టికి తీసుకువచ్చిన స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమస్యల తీవ్రతను బట్టి అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.
ప్రజాప్రతినిధులు ప్రజల చెంతకు వచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం,మే,02,2026

## గంగాల వారి వివాహ వేడుకల్లో యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలిరెడ్డి సుబ్బారెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 1**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మండలం కుర్నూతల పంచాయతీ గొల్లపల్లె గంగాల నాగేశ్వర కొడుకు ప్రసాద్ వెడ్స్ జాన్సీ వివాహానికి గంగాల శ్రీనివాసులు ఆహ్వానం మేరకు రాయచోటి పట్టణం రాజధాని కళ్యాణ మండపం నందు హాజరై నూతన వదువరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియచేసిన అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి

ఈ కార్యక్రమం లో గంగాల శ్రీనివాసులు, రెడ్డెయ్య, పచ్చిపాల ధర్మ రెడ్డి, గురుమూర్తి, ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, బోస్,మాజీ డీలర్ రామయ్య, రంగారెడ్డి, జొన్న శ్రీనివాసులు, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు

## కుందుర్పమ్మా దేవతకు విశేష పూజలు

**కుందుర్పి, మే, 01, జన సముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలిసిన కుందుర్పమ్మా దేవతకు శుక్రవారం రోజున విశేష పూజలు జరిగాయి. అనంతరం భక్తాదులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం అమావాస్య పౌర్ణమి రోజున అమ్మవారికి ఎంతో ప్రతిష్టాత్మకంగా పూజలు నిర్వహిస్తారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, గాజులు, పూలు, సమర్పించి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామ దేవతకు 101 నిమ్మకాయ హారంతో రకరకాల పూలమాలతో సుందరంగా అలంకరించి అమ్మవారికి ఆకు పూజ, కుంకుమార్చన, మాంత్రో చరణ, మహా మంగళ హారతి జరిపించారు.





తద్వారా అమ్మవారిని సంతాన భాగ్యం కల్పించమని, మా ఆయురారోగ్యాలతో చల్లగా దీవించాలని అమ్మవారి అనుగ్రహం పొందారు.

## లక్ష్మీ నరసింహ స్వామి వారికి వెండి బిందె విరాళం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**మే 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఐ.ఎస్. జగన్నాధపురంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శుక్రవారం జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు ఎమ్. పార్ధసారథి , హరిత దేవి దంపతులు స్వామికి ఒక కేజీ నలభై గ్రాములు వెండి బిందెను విరాళంగా ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ఈవో వి త్రినాధరావుకి అందజేశారు.స్వామి వారి నిత్య కైంకర్యాలకు, అభిషేక కార్యక్రమాలకు ఉపయోగించాలని ఈ వెండి బిందెను సమర్పించామని దాతలు కోరారు . దాతలకు ఆలయ మర్యాదలతో స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆశీర్వచనాలు పలికారు.

## కనకదుర్గ అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కంబాల శ్రీనివాస్





**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 1 / జనసముద్రం న్యూస్ :**

మండలంలోని మునికూడలి గ్రామంలో శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరావును కమిటీ సభ్యులు ఆహ్వానం పలకగా, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం అన్నసమారాధన కార్యక్రమం కోసం ఒక లక్ష 116 రూపాయలు విరాళాన్ని ఆయన అందజేశారు. ఆలయ నిర్మాణానికి గతంలోనే లక్ష రూపాయల విరాళం ఇచ్చినట్లు గుర్తుచేశారు.

హిందువులందరూ కలిసికట్టుగా ఉండి ధర్మాన్ని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి ఆడపడుచుకి పట్టుచీరను అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయపురిసౌత్ లో ఘనంగా మే డే వేడుకలు




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 01**

మే డే వేడుకలను విజయపురి సౌత్ శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు.

ఏఐటీయూసీ మాచర్ల నియోజకవర్గం అధ్యక్షుడు బాబురావు జెన్కో క్వార్టర్స్ వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు గర్వంగా జరుపుకునే రోజు నేడే అని తెలిపారు. సమాజం, ఆర్థిక వ్యవసాయ అభివృద్ధిలో కార్మికులు పోషించే కీలకపాత్రను గుర్తించటానికి వారి హక్కులను గౌరవ సూచికగా ఈరోజు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం కార్మికులు స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఐటీయూసీ సెక్రెటరీ తుమ్మనాథం రెడ్డి , భావన నిర్మాణ సంఘం అధ్యక్షుడు దానియేలు, నాగేశ్వరరావు, దేవా, బాలయ్య, ఎం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ





**జనసముద్రంన్యూస్, మాచర్ల,మే 1;**

పల్నాడు జిల్లాలో మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ 5వ వార్డు లో శుక్రవారం మే నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాదినేటి శాంతి, అలేటి వాసు మరియు సచివాలయం సిబ్బంది, పింఛనుదార్లు పాల్గొన్నారు.

## కార్మికులకు “మేడే” శుభాకాంక్షలు తెలిపి స్వీట్ బాక్సులు పంచి చేసిన సుగవాసి ప్రసాద్ బాబు







**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 1**

రాయచోటి పట్టణం, గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా 50 మంది మున్సిపల్ కార్మికులను ఆహ్వానించి పూలమాలలు వేసి, శాలువలు కప్పి, స్వీట్లు అందించి ఘనంగా సత్కరించినట్లు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు.

**ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ,**

“రక్తాన్ని స్వేదంగా మార్చి అవరోధాలను అభివృద్ధి మెట్లుగా మలిచే కార్మిక శక్తికి వందనం. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు” అని అన్నారు. మండుటెండ, చలి, వాన అన్నీ లెక్కచేయకుండా నిరంతరం శ్రమించే వ్యక్తి కార్మికుడని, శ్రామిక వర్గం హక్కులు, త్యాగాలు, విజయాలను గుర్తు చేసుకునే రోజే మేడే అని పేర్కొన్నారు.

కార్మికుల ఐక్యతను, శ్రమ గౌరవాన్ని చాటిచెప్పే వేడుక మేడే అని అన్నారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ప్రతి రంగంలో కార్మికులే ప్రధాన శక్తి అని, దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే స్థంభం కార్మిక వర్గమే అని తెలిపారు

తెలుగుదేశం పార్టీ జెండాలో నాగలి, చక్రం, గుడిసె చిహ్నాలను ఎన్టీఆర్ గారు చేర్చారని, అందులో చక్రం కార్మికులకు గుర్తుగా ఉండడం టీడీపీ ప్రత్యేకత అని గుర్తుచేశారు.

టీడీపీ ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి తీసుకున్న నిర్ణయాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మైలురాయిలుగా నిలిచాయని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కార్మికుల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

కార్మికులకు వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీసిటీల్లో 100 పడకల ఆసుపత్రులు, కర్నూలులో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని పేర్కొన్నారు.

గతంలో జీతాలు, పెన్షన్ల కోసం ఉద్యోగులు నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని, చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక ప్రతి నెల మొదటి తేదీన జీతాలు, పెన్షన్లు అందే విధంగా వ్యవస్థను మార్చారని తెలిపారు.

కార్మికుల కృషిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమానత్వం, గౌరవం, హక్కులు ప్రతి కార్మికుడికి అందాలని పేర్కొన్నారు.

చివరిగా, కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా నిలుస్తుందని స్పష్టం చేస్తూ శ్రామిక, కార్మిక సోదరులందరికీ మరోసారి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైఖానస ఆగమ పాఠశాల విద్యార్థులకు పట్టాల ప్రదానం.

## ఆగమ విద్యార్థులకు చిన వెంకన్న దేవస్థానం కానుక... చదువుతో పాటు ఆర్థిక భరోసా.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**మే 1 ద్వారకా తిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అనుబంధ విద్యాసంస్థ అయిన శ్రీ వేంకటేశ్వర వైఖానస ఆగమ పాఠశాలలో విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. 2019 విద్యా సంవత్సరంలో చేరి, విజయవంతంగా కోర్సు పూర్తి చేసిన 8 మంది విద్యార్థులకు దేవస్థానం ధర్మకర్తల మండలిఅధ్యక్షుల సమక్షంలో, కార్యనిర్వాహణాధికారి అధ్యయన ధ్రువ పత్రాలను ,ప్రోత్సాహక నగదును అందజేశారు.విద్యను పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి దేవస్థానం తరపున ₹2,24,379/- చొప్పున ప్రోత్సాహక నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ ఎస్వి. నివృత్త రావు



విద్యార్థులను శాలువాతో సత్కరించి, దేవస్థాన జ్ఞాపికను బహూకరించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు, దేవస్థానానికి మరియు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

1980లో స్థాపించబడిన ఈ పాఠశాల విద్యార్థులకు చక్కని సౌకర్యాలు కల్పిస్తూ ప్రయోజకులుగా తీర్చిదిద్దుతోందని కొనియాడారు.

పాఠశాల నిర్వహణపై ఈఓ పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తూ, వైఖానస శాఖకు చెందిన అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుండి ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి ప్రతి సంవత్సరం జూలై నెలలో దరఖాస్తులు స్వీకరించబడతాయి. అర్హత కలిగిన వారు ఈ పాఠశాలలో చేరవచ్చు. లక్ష్మీపురం శ్రీ వేంకటేశ్వర జగన్నాథస్వామి వారి దేవాలయ సమీపంలో పాఠశాల మరియు విద్యార్థుల వసతి భవనాలు కలవు.ఈ పాఠశాల విద్యార్థులకు దత్తత స్కీమ్ పథకం వర్తిస్తుంది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోవై.భద్రాజీ,ఏఈఓఉమాపతి, సూపరింటెండెంట్ గిరిజారాణి,ఉత్తమగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనధికారిక పత్తి విత్తనాల గుట్టురట్టు







**- 2842 ప్యాకెట్ల పత్తి విత్తనాలు సీజ్**
**- తనిఖీల్లో బయటపడ్డ విత్తనాలు విలువ 2535142 రూపాయలు**
**- 191000 విలువైన బయో మందుల సీజ్**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 1**

ఈ రోజు అనగా మే 1 తేదీ ఎమ్మిగనూరు పట్టణంలోని అగ్రికల్చర్ కమిషనరేట్ నుండి స్క్వాడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రవీణ్ , వ్యవసాయ అధికారి మోహన్ ఎమ్మిగనూరు మండలం సహాయ వ్యవసాయ సంచాలకులు ఖాద్రి , మండల వ్యవసాయ అధికారి శివశంకర్ ల ఆధ్వర్యంలో అనధికారికంగా విక్రయిస్తున్న పత్తివిత్తనాలును తనీకీలు నిర్వహించి సీజ్ చేసి, అమ్మకాలు నిలుపుదల చేయడమైనది..

ఎమ్మిగనూరు లో ఉన్న సాయిరాం సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ అనే దుకాణంను ఇన్స్పెక్షన్ లో భాగంగా తనిఖీలు నిర్వహించగ ఈ తనిఖీల్లోఎటువంటి సోర్స్ లేకుండా రైతులకు అనధికారిక పత్తి విత్తనాలు అమ్ముతుండగా మొత్తం 2482 ప్యాకెట్లు ఈ విత్తనాల విలువ రూ 2535142/- మరియు బయో మందులు ఎటువంటి సర్టిఫికెట్ లేకుండా అమ్ముతున్నందుకు గాను, వాటి విలువ రూ 191000/- గా నిర్ధారణ చేశారు. వేరొక దుకాణంలో శ్రీ మైత్రి ఆగ్రో ఏజెన్సీస్ చంద్ర ట్రేడర్స్ నందు కూడా విత్తనాలను తనిఖీ చేయడమైనది.

విత్తనాలను బిజినెస్ చేసుకునే డీలర్లకు ముఖ్యంగా ఫారం - జ సర్టిఫికేట్, రైతులకు విక్రయించే అన్ని రకాల విత్తనాలు లైసెన్సులో ఇంక్లూడ్ అయి ఉండాలి మరియు గోడౌన్ లైసెన్సులో ఇంక్లూడ్ చేసుకొని మాత్రమే విత్తనాలను రైతులకు విక్రయించాలి, ఇటువంటి ఏమీ లేకుండా విక్రయిస్తే 420 (చీటింగ్) కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడమైనది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కమిషనరేట్ స్క్వాడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రవీణ్, వ్యవసాయ అధికారి మోహన్ మండల సహాయక వ్యవసాయ సంచాలకులు ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి శివశంకర్ మరియు ఏఈఓ నరసింహారావు లు పాల్గొన్నారు

## శ్రీమత్యనారాయణ స్వామి వారి అభివృద్ధి ఆలయ కమిటీ సభ్యులు సమావేశం

**మొగల్తూరు మే1 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

శ్రీమత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు కలిసి మరింత ముందుకు సాగాలని ఆలయ నిర్వహణ సమితి గౌరవ సలహాదారులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వివేకానంద ట్రస్ట్ అభివృద్ధి నిర్వాహకులు చెన్నాప్రగడ సదాశివ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మోలపరు శ్రీ కనకదుర్గ బీచ్ లో వేంచేసి ఉన్న శ్రీ మత్య నారాయణ స్వామి ఆలయమునందు అభివృద్ధి కమిటీ సభ్యులు నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనే ప్రసంగించారు. శ్రీ మత్స్య నారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు ఒక



ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగేందుకు పని చేయాలని సూచించారు.

ప్రస్తుతం ఆలయం అభివృద్ధికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం సహకారం తీసుకునేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో శ్రీమత్యానారాయణ స్వామి నిర్వహణ సమితి కమిటీ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాస్తి వెంకట్‌కు సీఎం చంద్రబాబు కితాబు..







**జనసముద్రం న్యూస్,మే.01.**
**గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండల కేంద్రంలోని డాక్టర్ ఎల్ వి ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ భవనాన్ని శుక్రవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ భవనాన్ని రూ.15కోట్లతో నిర్మించిన స్థానికులు, ప్రముఖ సువెల్ ఫార్మా అధినేత జాస్తి వెంకట్ జీవితం ధన్యమైందన్నారు.

సమాజంలో ఎంతోమంది పేదలకు వైద్య సేవలను అందించేందుకు ఉపయుక్తమైన ఈ హాస్పటల్‌ను నిర్మించేందుకు దోహదపడిన జాస్తి వెంకట్ అందరికీ ఆదర్శప్రాయులని చంద్రబాబు కితాబిచ్చారు.

ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలను పర్యటించే ప్రదేశాలను పరిశీలించారు. స్వయంగా చంద్రబాబు హాస్పటల్‌ను సందర్శించి అందులోని వివిధ విభాగాలను పరికరాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. దాతలు జాస్తి వెంకట్ వారి కుటుంబీకులతో ముఖ్యమంత్రి కాసేపు ముచ్చటించారు. భవనం ముంగిట ముఖ్యమంత్రి వైద్య సంస్థ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మోహన్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు, శేషాద్రిరావు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి, వల్లూరుపల్లి సత్యనారాయణరావు(బాబ్జి), మునునూరి శ్రీనివాసరరావు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, మచిలీపట్నం ఆర్డీఓ సాంబశివరావు, వైద్య సంస్థ డైరెక్టర్ కిరణ్ కుమార్, తహసిల్దార్లు బి.లోకరాజు, హరినాథ్, వైజాగ్ సంస్థ ఇన్చార్జి స్వాములు, పాపయ్య తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోస్లగ్ : 01జిడివి63 : భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

01జిడివి63ఎఫ్ : ఎమ్మెల్యేలు కామినేని, వెనిగండ్లతో చంద్రబాబు

01జిడివి63బి : ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యంతో మాట్లాడుతున్న చంద్రబాబు

01జిడివి63సి : డాక్టర్ సీఎల్ వెంకట్రావుతో ఆప్యాయంగా చంద్రబాబు

# కార్మికులు బాగుంటేనే దేశం బాగుంటుంది

- మేడే సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా మేడే వేడుకలు
- కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తోందన్న ఎమ్మెల్యే



**జన సముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ మే 1**

ఎక్కడైనా కార్మికులు బాగుంటేనే ఆ దేశం, రాష్ట్రం బాగుంటాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వేడుకల్ని అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్మికులతో కలిసి ఈ వేడుకలను జరుపుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కేక్ కట్ చేసి కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. తాను కూడా ఒక కార్మికునిగా జీవితాన్ని ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు. కార్మికుని శ్రమ ఎలా ఉంటుందో.. కార్మికుడు లేకుంటే ఆ వ్యవస్థ ఎలా దెబ్బతింటుందో తనకు బాగా తెలుసునన్నారు. గతంలో వెట్టిచాకిరి విధానానికి వ్యతిరేకంగా అనేక మంది పోరాడి, ప్రాణాలు అర్పించి.. 8గంటల పని సమయం, పనికి తగినవేతనంవంటిహక్కులనుసాధించుకున్నారన్నారు. ఎక్కడైనా సరే కార్మికులకు చేతినిండా పని ఉంటే.. అక్కడ అభివృద్ధి కనిపిస్తుందన్నారు. గత ఐదేళ్లలో కార్మికులు చీకటి రోజులు చూశారన్నారు. పని లేక చేసినా తగిన వేతనం లేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారి కృషితో అనేక పరిశ్రమలు వస్తున్నాయని.. అన్ని రంగాల్లోని కార్మికులకు పని దొరుకుతోందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# మాచర్ల నియోజకవర్గంలో ప్రేరణనిచ్చే అరుదైన సంఘటన







**జనసముద్రంన్యూస్, రెంటచింతల, మే1;**

తండ్రికుమార్తె కలిసి టెన్త్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం మల్లవరం గ్రామంలో ఒకే ఏడాది టెన్త్ పరీక్షలు రాసిన తండ్రికుమార్తె ఇద్దరూ పాస్ కావడం విశేషం.

మల్లవరం గ్రామానికి చెందిన బాబూరావు పరాశక్తి సిమెంట్ కంపెనీలో రోజువారీ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. చదువు మధ్యలోనే ఆగిపోయిన ఆయన ఈ ఏడాది ఓపెన్ స్కూల్ ద్వారా మళ్లీ టెన్త్ పరీక్షలు రాయాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయానికి ప్రేరణ ఆయన చిన్న కుమార్తె చిట్టి. సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆమె తన తండ్రిని కూడా టెన్త్ రాయమని ప్రోత్సహించింది.

కుమార్తె మాటలతో ఉత్సాహం పొందిన బాబూరావుడ కష్టపడి చదివి 257 మార్కులు సాధించారు.

ఇక కుమార్తె చిట్టి కూడా 448 మార్కులు సాధించి ప్రతిభను చాటుకుంది. ఫలితాలు వచ్చిన వెంటనే తండ్రికుమార్తె ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుని ఆనందాన్ని పంచుకున్నారు.

బాబురావు మాట్లాడుతూ...

"నా కూతురు ఇచ్చిన ప్రోత్సాహమే నన్ను మళ్లీ చదువు వైపు నడిపించింది.

ఆమెతో కలిసి టెన్త్ పాస్ కావడం చాలా గర్వంగా ఉంది"అని బాబూరావు తెలిపారు.

చిట్టి మాట్లాడుతూ... ఒకేసారి మా నాన్న నేను పదవ తరగతి పరీక్షలు రాసి పాస్ అవ్వడం సంతోషంగా ఉందని, మా నాన్న పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీలో వెల్డర్ గా పనిచేస్తున్నాడు పదవ తరగతి పాసై ఐటిఐ సర్టిఫికెట్ పొందితే సంస్థల్లో హాలో మంచి అవకాశాలు మంచి అవకాశాలు వస్తాయి అని చెప్పడం జరిగింది.

ఒకే ఏడాదిలో తండ్రికుమార్తె ఇద్దరూ ఉత్తీర్ణత సాధించడంతోడ గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. కష్టపడి ప్రయత్నిస్తే ఏ వయసులోనైనా విజయం సాధించవచ్చని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

# కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా జరిగిన న్యాయ అవగాహన సదస్సు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే1 ;**





మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా శుక్రవారం అనగా మే1 2026 న న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ ప్రిన్సిపుల్ జడ్జ్ శ్రీనివాస్ కళ్యాణ్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వై.రమేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు జి. వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు గాజుల చెన్నయ్య, కార్మిక నాయకులు బాబూరావు, మండల న్యాయ సేవ కమిటీ సభ్యులు మెట్టు గోవింద రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కార్మికుల రక్షణ కోసం సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, కార్మికుల హక్కులను ప్రయోజనాలను కాపాడటం కోసం ప్రత్యేక న్యాయస్థానాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా కార్మికులకు సమస్యలు ఉన్నట్లయితే మండల న్యాయ సేవ కమిటీని సంప్రదించినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడినటువంటి సీనియర్ న్యాయవాది జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఒకటి కాబట్టి ఆ రోజును ప్రపంచ కార్మిక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని కార్మికుల ఐక్యంగా సమిష్టిగా ఉన్నప్పుడే వారి హక్కులకు రక్షణ వారి సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రమేష్ బాబు కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న జక్కంపూడి రాజా





**తూర్పుగోదావరి/సీతానగరం/మే 1/ జనసముద్రం న్యూస్ :** మండలంలోని మునికూడలి, రఘుదేవపురం గ్రామాల్లో శుక్రవారం జరిగిన నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవాల్లో వైఎస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొన్నారు.

మునికూడలిలో నూతనంగా నిర్మించిన కనకదుర్గ అమ్మవారి ప్రతిష్టా పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రఘుదేవపురంలోని బంగాలమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముండ్ల.హితికా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం ఎన్ ఆర్ ఐ అమెరికా నుండి



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్, మే 1**
**(నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు కడప జిల్లా చెన్నూరు మండలం రామన పల్లె గ్రామపంచాయతీ ముండ్ల పల్లె గ్రామ వాస్తవ్యులు ముండ్ల సుధాకర్ రెడ్డి, ముండ్ల లక్ష్మీదేవి దంపతుల జేష్ట కుమారుడు ఎన్.ఆర్.ఐ అమెరికా నివాసులు ముండ్ల విశ్వనాధ రెడ్డి దంపతుల పెద్ద కుమార్తె ముండ్ల హితికా రెడ్డి 9వ పుట్టినరోజు సందర్భంగా వీరి చెల్లెలు ముండ్ల దివిజా రెడ్డి ప్రోత్సాహముతో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 01 .05.2026 న అద్భుతమైన ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చిన ముండ్ల వారి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి చిన్నారి కుమారి ముండ్ల హితికా రెడ్డి వారికి ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు.

# వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ చెన్నకేశవరావుకు ఘన సన్మానం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే1 :**

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు జన్మదినం సందర్భంగా ఆయనను సభ్యులు ఘనంగా సత్కరించారు. స్థానిక వాసవి క్లబ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏ అసిస్టెంట్ గవర్నర్ మేడం నాగేశ్వరావు మాట్లాడుతూ చెన్నకేశవరావు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు ఉంటాడన్నారు. లయన్స్ క్లబ్, ఆవోప, ఆర్యవైశ్య సంఘం, పలు సేవా సంఘాల్లో పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్న న్నారు, గ్రామాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు, ఎన్నారై వాసవి సహకారంతో100వికలాంగులకు కృతిమ పాదాలు . ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చుండూరు సత్యనారాయణ, కార్యదర్శి బచ్చు రాజ్ కుమార్, కోశాధికారి బత్తుల వీరబ్రహ్మం, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్యక్షులు తిధివీధుల వెంకట నాగేశ్వరావు, పందిరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం చేసి ఎనిమిది గంటల పని హక్కుని సాధించుకున్న రోజునే మేడే హుజూర్ నగర్ లో టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే



**జనసంద్రం న్యూస్ మే 2 సూర్యపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ**
**రిపోర్టర్ అలవాల రవికుమార్**

శ్రమ దోపిడీకి గురవుతుంటే, దానికి వ్యతిరేకంగా కార్మిక లోకం కదం తొక్కిన రోజు... రక్తాన్ని చిందించి ఎనిమిది గంటల పని హక్కును సాధించుకున్న రోజునే మేడే అని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శితల రోషపతి . తక్షణమే లేబౌర్ కోడ్లు రద్దు చెయ్యాలి అని కోరారు. మేడే సందర్భంగా కోదాడ రోడ్డులో ఏర్పాటు చేసిన టిఎన్టియుసి జండా ను రా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి ఆవిష్కరించగా కార్యక్రమాన్ని ఉద్దేశించి హుజూర్ నగర తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జీ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడారు. 1885 మే నెల అమెరికాలోని చికాగో పట్టణంలో కూలీలు పోరుబాట పట్టారని రోజుకు 8 గంటల పనిదినం కావాలని, వెట్టిచాకిరీ నశించాలని కార్మికవర్గం గర్జించి రక్తం చిందించి తమ హక్కుల్ని సాధించుకున్నదని అన్నరు. అమరవీరుల పోరాట ఫలితంగానే ప్రపంచ కార్మికవర్గం కొన్ని హక్కులను సాధించిందని ఆ త్యాగాల స్ఫూర్తితోనే మేడే ఉద్భవించిందన్నారు ఈ సందర్భంగా మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక లోకానికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్ సీనియర్ పార్టీ నాయకులు శీతల రోశపతి పట్టణ కార్యదర్శి జక్కుల కిరణ్ యాదవ్ గరిడేపల్లి మండలం ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు గౌడ్, గుండెబోయిన వెంకన్న యాదవ్ కంకణాల రామయ్య స్వరూప మార్తమ్మ అంజలి, మీరుగా నాగేశ్వరరావు జావేదు తదితర నాయకులు పాల్గొన్నారు

# 24వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే1;**

మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు....

మాచర్ల పట్టణంలోని 24వ వార్డులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగిందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాచర్ల నియోజికవర్గ తెలుగు యువత కోమటి వీరు తెలియజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram